

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో అద్వితీయ ప్రదర్శన (వార్త4లో)




మనం

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం । 01 । మార్చి । 2023 । పేజీలు : 15


# కార్పొరేషన్ బడ్జెట్‌కు ఆమోదం

**జీవో 58, 59 లపై అవగాహన కల్పించాలి : కలెక్టర్ గౌతమ్**

**సవివరంగా బడ్జెట్ రూపకల్పన : ఎంఎల్‌సి తాతా మధు**

**నగర సమగ్రాభివృద్ధికి దోహదం : మేయర్ పునుకొల్లు నీరజ**



**ఖమ్మం, ఫిబ్రవరి 28(మనం బ్యూరో) :** ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ. 22172.10 లక్షలతో బడ్జెట్ రూపొందించగా, సభ్యులు ఆమోదించారు. మంగళవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించి, బడ్జెట్ ఆమోదించారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, కమిషనర్ ఆదర్శ్ సురభి హాజరయ్యారు. మునిసిపల్ కార్పొరేషన్ అకౌంట్ అధికారి



శివలింగం బడ్జెట్ పద్దును చదవగా, సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు. కార్పొరేషన్ బడ్జెట్లో సొంత ఆదాయం రూ. 8056.10 లక్షలుగా చూపారు. ఇందులో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల పన్నుల ద్వారా రూ. 3078.00 లక్షలు, కిరాయిల ద్వారా రూ. 472.10 లక్షలు, భవన నిర్మాణ అనుమతు లు, ఎల్ఆర్ఎస్, ఇతర టౌన్ ప్లానింగ్ సేవల ద్వారా రూ. 2942.00 లక్షలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఇతర శాని టేషన్ సేవల ద్వారా రూ. 260 లక్షలు, త్రాగునీటి పన్నులు, ఇతర ఇంజినీరింగ్ సేవల ద్వారా రూ. 1193.00 లక్షలు సొంత ఆదాయంగా వస్తాయని బడ్జెట్లో చూపారు. వేతనాలు, పీఎఫ్, ఈపీఎఫ్, కార్యాలయ నిర్వహణ, గ్రీన్ బడ్జెట్, విద్యుత్ చార్జీల రూపేణా రూ. 8056.10 లక్షలు ఖర్చవుతాయని అంచనా వేశారు. నాన్ప్లాన్ గ్రాంట్ల కింద 15వ ఆర్థిక సంఘం, పట్టణ ప్రగతి, అమృత్ పథకం, లే అవుట్ క్రమబద్ధీకరణ, ప్రత్యేక అభివృద్ధి నిధులు, ముఖ్యమంత్రి వాగ్దాన నిధులు ద్వారా రూ. 13382.00 లక్షలు, ప్లాన్ గ్రాంట్లలో ఎస్ఎఫ్ సి, కార్పొరేషన్ అభివృద్ధి, స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ ద్వారా రూ. 80 లక్షలు వస్తాయని అంచనాలు వేశారు. నియోజవర్గ అభివృద్ధి నిధులు, స్పెషల్ డెవలప్మెంట్ నిధులు, ఎంపీ ల్యాడ్స్ నిధులు, ఇతర రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా రూ. 92.00 లక్షలు వస్తాయని చూపారు. మొత్తం బడ్జెట్లో జీతాలు, కరంట్ బిల్లులు, పాలన నిర్వహణ ఖర్చులు పోయిన తర్వాత మిగిలిన బడ్జెట్ లో 1/3 శాతం విలీన గ్రామాల అభివృద్ధికి రూ. 586.55 లక్షలు కేటాయించారు. అవుట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలకు రూ. 2801.34 లక్షలు, ప్రజారోగ్యం, 2లో...

# నేరస్థులకు శిక్షపడే విధంగా కృషి చేయాలి

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి**

**- కన్విక్షన్ రేటును పెంచే విధంగా నూతనంగా డిస్ట్రిక్ట్ లెవెల్ పెండింగ్ ట్రయల్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు**





**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 28 (మనంప్రతినిధి):** నేరస్థులకు శిక్షపడే విధంగా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి జిల్లా పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఎ ఫంక్షన్ హాలులో'డిస్ట్రిక్ట్ లెవెల్ పెండింగ్ 2లో...

# జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలవండి



**- కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత నామ లేఖ**

**- నామ లేఖకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి**

5లో

# డాక్టర్ ప్రీతి ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో సమగ్రమైన విచారణ జరపాలి

**డి.వై.యఫ్.ఐ, ఐద్వా మహిళ సంఘం ఆధ్వర్యంలో ర్యాగింగ్ భూతం దిష్టిబొమ్మ దహనం**

వివరాలు 12లో..

# ఇల్లందు మున్సిపాలిటీలో చెత్తపై  పన్నును వెంటనే ఎత్తివేయాలి

## – ఇల్లందు టీడీపి నేత ముద్రగడ వంశీ, టీడీపి నాయకుల డిమాండ్



**ఇల్లందు, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** ఇల్లందు తెలుగు దేశం పార్టీ నాయకుల  ముద్రగడ వంశీ. టి ఎన్ ఎస్ ఎఫ్. రాష్ట్ర నాయకులు చాంద్ రమేష్ బాబుల ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు మున్సిపల్ కమిషనర్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ముద్రగడ వంశీ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం  ముద్రగడ వంశీ  ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో చేత్త సేకరించడం జరుగుతుంది. అందుకు గాను ప్రతి ఇంటి  నుండి 50 రూపాయలను మున్సిపాలిటీ వారు వసూలు చేస్తున్నారు,  ఇలా 50/రూపాయల నుండి 100 రూపాయల వరకు వసూలు చేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు, ఇలా సేకరిస్తున్నా  చెత్త తో ఎరువులు తయారు కోసం వాడుతున్నారు, ఇలా మున్సిపాలిటీ ఆదాయం పొందుతున్నారు, గతంలో కూడా ఇల్లందు మున్సిపాలిటీగా ఉన్నా 24 వార్డులో మున్సిపాలిటీ ట్రాక్టర్ ల ద్వారా మున్సిపాలిటీ సిబ్బంది వారు చెత్త సేకరించేవారు కాని తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఇలా చెత్త పై కూడా టాక్స్ వేయడం విడ్డురంగా ఉందాని, వారు ఎద్దేవ చేశారు. కొట్లాడి తెచ్చుకున్నా తెలంగాణాలో ఇలా చేత్త పై కూడా టాక్స్ వేయడం సరైన విధానం కాదు అని ఈ చెత్త పై టాక్స్ ను వెంటనే రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు, గతంలో కన్నా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ఇంటి పన్ను కూడా పెంచారు. అని అలాగే ఖాళీ స్థలాల ను కూడా కొలతలు వేసుకొని టాక్స్ లు విదిస్తున్నారు. అని ఇప్పుడు కొత్తగా ఈ చెత్త పై టాక్స్ వేయడం ద్వారా ప్రజలకు పెను భారం పడుతుంది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు పాలకవర్గ విధివిధానాలు ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నాయని వాటిని మార్చుకోకపోతే మునుముందు రోజుల్లో ప్రజలు మీకు సరైన శాస్తి చేస్తారని పాలకవర్గాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా  ఈ చెత్త ద్వారా వసూలు చేస్తున్నా రుసుమును మున్సిపాలిటీ వారే  చెల్లిస్తే ప్రజలకు కొంత ఉపశమనం ఉంటుందని తెలుగుదేశం పార్టీ పాలకవర్గాన్ని డిమాండ్ చేస్తుంది తెలిపిన అంశాలను పొందుపరిచి ఇల్లందు మున్సిపల్ కమిషనర్  కు వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్  రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, టీడీపి సీనియర్ నాయకులు కారు నర్సయ్య, శ్యామ్ తీవరి, కంది రవి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులుమాటేలా రత్నాకర్, వాసం వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో యువకుడికి జైలు శిక్ష

**భద్రాచలం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :**
గంజాయి  కేసులో యువకుడికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి (స్పెషల్ జడ్జి ఫర్ ఎన్.డి.పి.ఎస్. యాక్ట్) ఎం. శ్యాంశ్రీ , మంగళవారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాలు ఇలా 2018–10–28 న అప్పటి భద్రాచలం టౌన్ పి సత్యనారాయణ రెడ్డి బృందం  బృందం వాహనముల చెకింగ్ చేస్తుండగా వారికి అందిన సమాచారం మేరకు కూనవరం రోడ్ , కుంట నుండి హైదరాబాద్ వెళ్ళు విజయవాడ డిపో బస్సు నెంబరు ఏపీ 29, 3554  ఏపీఎస్ఆర్టీసీ బస్ ను ఆపగా  అనుమానాస్పదంగా ఏడుగురు వ్యక్తులు వుండగా, వారి బ్యాగులు వెతకగా 69 కేజీ ల గంజాయి లభ్యమయ్యాయి వాటి విలువ రూ.3,45,000/–పంచనామా ద్వారా సీజ్ చేసి సిఐ ఫిర్యాదు మేరకు అప్పటి ఏఎస్సై జి.ఏసోబుకు కేసు నమోదు చేసుకున్నాడు. అనంతరము వాటిని పంచనామా ద్వారా సీజ్ చేసి మల్కానిగిరి జిల్లా తుండపల్లి పంచాయతీ ఎంబి–4 కు చెందిన1) గోపాల్ మండల్ గోపాల్ హల్దర్,2) దీపంకర్ నామ 3)సంతోష్ సర్కార్ 4) అలీ ఖాన్ (హైదరాబాద్) 5)రాజీవ్ కుమార్ పటేల్ (హైదరాబాద్),6) స్వామి సర్కార్ 7) శ్రీమతి సోమాలి ముండ లను కోర్టులో హా జ రు పరిచి రిమాండ్ కు తరలించారు. దర్యాప్తు అనంతరం భద్రాచలం టౌన్ ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి చార్జి షీట్ కోర్టులోదాఖలు చేసినారు. కోర్టులో 8 మంది సాక్షులను విచారించారు. వాదోపవాదాలు అనంతరం హైదరాబాద్ అంబేద్కర్ నగర్ తుసు బుర్ర ఆసిఫ్ నగర్ కు చెందిన రాజీవ్ కుమార్ పటేల్ కు 10 సంవత్సరములు కఠిన కారాగార శిక్ష ,ఒక లక్ష రూపాయలు జరిమాణ విధిస్తూ తీర్పు చెప్పినారు,మిగతా ఆరుగురిపై వారంటూ పెండింగ్ లో ఉన్నవి వారిపై సపరేట్  చార్జి షీట్ దాఖలు చేశారు. వారిపై కేసు పెండింగ్లో ఉంది, ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుమ్మరి రామారావు వాదించారు.లైజాన్ ఆఫీసర్ హరి గోపాల్, భద్రాచలం టౌన్ కోర్టు ఏ ఐ యస్ గంజి శశిధర్, లు సహకరించారు .

# కుక్కల దాడిలో గాయపడిన జస్మితకు కంటి చూపు కోల్పోయింది

## – కంటిచూపు రావాలంటే శస్త్ర చికిత్స అవసరం  – ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్లు

**బోనకల్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :**
బోనకల్ మండలం బోనకల్ గ్రామంలో కుక్కల దాడిలో గాయపడ్డ చిన్నారి మందా జస్మిత(5) తండ్రీ మందా పుల్లయ్య మంద రేణుక, పాప హైదరాబాదులోని ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్లో కంటి చూపుతో పోరాడుతా ఉంది.ఇప్పటికే ఒకసారి డాక్టర్లు సర్జరీ చేయగా ఇన్ఫెక్షన్ ఉందని మరోసారి చేయాలని చేసినా కూడా చూపు కష్టమని హాస్పిటల్ డాక్టర్లు తల్లిదండ్రులకు తెలియజేశా రు. తల్లి రేణుక నా కూతురికి జరిగినటువంటి నష్టాన్ని ఎవరూ భరించలేరని ఇకనైనా బోనకల్లు గ్రామంతో పాటు మండలంలో కుక్కల బెడద లేకుండా చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా  తాము చాలా పేదవాళ్లం  మమ్మల్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని తల్లి వేడుకున్నారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :**
పాల్వంచ పట్టణ పరిధిలోని కాంట్రాక్ట్ కాలనీ లోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ డే దినోత్స వాన్ని పురస్కరించుకొని సైన్స్ ఎక్స్పో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై నా పట్టణ ఎస్సలు నరేష్ ప్రవీణ్ కుమార్లు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు అద్భుతంగా ప్రాజెక్టులు రూపొందించారని నిత్యజీవితంలో ఉపయోగపడే విధానాన్ని గురించి చక్కగా వివరించాలని అన్నారు. అదేవిధంగా విద్య తో పాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో అంతర్గతంగా ఉండే ప్రతిభ వెలుగుతీస్తుందని  అన్నారు.ఇలాంటి  కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఇస్మాయిల్,డి నాగేశ్వరరావు, నరేష్ ప్రైమరీ ఇంచార్జి, వర్ధిని, పి పి టి ఇంచార్జ్ శిరీష, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# కార్పొరేషన్ బడ్జెట్‌కు...

(మొదటి పేజీ తరువాయి)

పారిశుద్ధ్య నిర్వహణకు రూ. 821.00 లక్షలు, విద్యుత్ చార్జీల కోసం రూ. 641.00 లక్షలు, రుణాల చెల్లింపుకు రూ. 126.00 లక్షలు, గ్రీన్ బడ్జెట్ కోసం రూ. 805.61 లక్షలు, వివిధ డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాల కోసం వార్డు బడ్జెట్ క్రింద రూ. 1173.00 లక్షలు, ఇంజనీరింగ్ విభాగ వ్యయం క్రింద రూ. 491.00 లక్షలు, సాధారణ పరిపాలన వ్యయం క్రింద రూ. 502.50 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగ వ్యయం క్రింద 108.00 లక్షలు, ప్రజా సౌకర్యాలకు రూ. 30.00 లక్షలుగా చూపించారు.సొంత ఆదాయంలో ఖర్చులు పోను మిగిలిన రూ. 292.14 లక్షలు మిగులు బడ్జెట్గా చూపారు. వీటితో డివిజన్లలో అభివృద్ధి పనులు చేపట్టనున్నా రు.  మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా సవివరంగా బడ్జెట్ రూపకల్పన చేశారన్నారు. గతంలో ఆదాయం, భవిష్యత్తు ఆదాయం బడ్జెట్ లో వివరించారన్నారు. 2014 సంవత్సరం తర్వాత, కార్పొరేషన్ గా అవతరించిన తర్వాత ఖమ్మం అభివృద్ధి లో రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితో ఈ అభివృద్ధి జరిగిందన్నారు. ఖమ్మం ను స్వంత ఇల్లులా భావించాలని ఆయన తెలిపారు. ఒకప్పుడు మురికికూపంగా ఉన్న 3వ పట్టణ ప్రాంతం, ఇప్పుడు గోళ్లపాడు ఆధునికీకరణ పనులతో సుందరంగా తయారైందన్నారు. అభివృద్ధి, సౌకర్యాల కల్పనతో ప్రాంత విలువ పెరిగిందన్నారు. సౌకర్యాల కల్పన బాగా చేస్తున్నట్లు, నిర్వహణ పై దృష్టి పెట్టాలన్నారు. ఆదాయ వనరుల పెంపుకు చర్యలు చేపట్టాలన్నారు. అందరం టీమ్ లాగా కలిసి పనిచేయాలని ఎమ్మెల్సీ అన్నారు.  జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, వచ్చే ఆర్థిక సంవత్సరం రాబడి, ఖర్చుల గురించి వివరంగా ఉన్నట్లు తెలిపారు. రి అసెస్మెంట్ చేయని ఆస్తులను భువన యాప్ ద్వారా అస్సెస్ చేయాలని అన్నారు. ట్రేడ్ లైసెన్సుల విషయంలో చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. లే అవుట్ అనుమతులతో ఆదాయం పెరిగిందన్నారు. రహదారుల ఆక్రమణ చేస్తున్న వీధి వ్యాపారులను స్ట్రీట్ వెండర్ జోన్లకు తరలించాలన్నారు. జీవో 58, 59 లపై కార్పొరేటర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, నగర సమగ్రాభివృద్ధికి బడ్జెట్ దోహదపడుతుందన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో నిరంతరం నగరాభివృద్ధి కోసం శ్రమిస్తున్నామన్నారు. అన్ని డివిజన్లను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు.  మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, బడ్జెట్ అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. బడ్జెట్ కు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్ అమలుకు సహకరించాలని కమీషనర్ కోరారు.  బడ్జెట్ సమావేశంలో నగర కార్పొరేటర్లు, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్షపడే

(మొదటి పేజీ తరువాయి)

ట్రయల్ మానిటరింగ్ కమిటీ'ని ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్ ట్రయల్ కేసులలో నేరస్థులకు త్వరితగతిన శిక్షపడే విధంగా చర్యలు తీసుకునేలా ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీలో చైర్మన్ గా జిల్లా ఎస్పీ, వైస్ చైర్మన్ గా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, కన్వీనర్ గా డీసీఆర్బీ డిఎస్పీ మరియు సభ్యులుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,పోలీసు అధికారులు ఉంటారని ఎస్పీ తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, జిల్లా పోలీసు అధికారులు,కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిసిఆర్బి డీఎస్పీ నందిరాం ప్రస్తుతం పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను, ఇప్పటివరకు కన్విక్షన్ సాధించిన కేసుల వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేసేందుకే కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలీస్ అధికారులు నిరంతరం పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలిస్తూ, ఉన్నతాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం పలు కేసులలో నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పీపీలు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కృష్ణ మోహన్, పీపీలు పోసాని రాధా కృష్ణమూర్తి, కె.రామారావు, హైమావతి, కొత్తా వెంకటేశ్వర్లు,మహిధర్ రెడ్డి,పీవీడి లక్ష్మి,మీరజ్ పిరదోజ్, ఏపీపీలు రచిత, దుర్గాబాయి,శశ్రీనివాస్, లావణ్య, ఏఎస్పీ పంకజ్ పరితోష్ ఐపిఎస్, డిఎస్పీలు నందీరామ్, రెహమాన్, వెంకటేష్, రమణమూర్తి, రాఘవేంద్రరావు మరియు సిఐలు,ఎస్సలు, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# రెండు పడకల గదుల ఇళ్లు అర్హులందరికీ కేటాయించాలి

**- సమ న్యాయం చేయాలని బాధితుల డిమాండ్**
**- దివ్యాంగులను గుర్తించడంలో అధికారులు విఫలం**
**- అందరికీ న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే ,ఆర్డీవో హామీ**
**- గ్రామసభ వాయిదా**

**భద్రాచలం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** భద్రాచలం పట్టణంలో ఏఎంసి కాలనీలో 117 నిర్మాణం పూర్తి చేసుకున్న రెండు పడకల గదుల లబ్ధిదారుల ఎంపికలో అన్ని కులాలకు సమ న్యాయం చేయాలని మొదటి నుంచి డిమాండ్ వినిపిస్తున్న, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే గిరిజనులకు, దివ్యాంగుల కోటాలో 6గురికి, గోదావరి వరదల సమయంలో ముంపుకు గురవుతున్న అశోక్ నగర్ కొత్త కాలనీ వాసులకు మరి కొంతమందికి రెండు గదుల మంజులలో ప్రాధాన్యత ఇచ్చినట్లు స్థానిక తశీల్దారు శ్రీనివాస్ యాదవ్ గ్రామసభలో వెల్లడించారు. అందుకు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. భద్రాచలం పట్టణంలో గిరిజన తో పాటు మిగతా కులాల్లో కూడా నిరుపేదలు ఉన్నారని వారికి సొంత ఇల్లు లేక అద్ది భవనంలోనే నివసిస్తున్నారు. అలాంటి వారిని కూడా పరిగణలోకి



తీసుకోవాలని, అన్ని కులాల వారికి న్యాయం చేయాలని ప్రజల నుంచి డిమాండ్ వ్యక్తం అయింది. అధికారులు ఏజెన్సీ చట్టాలు పరిగణలోకి తీసుకొని గిరిజనకు మాత్రమే మొదటి విడత అవకాశం కల్పిస్తున్నట్లు గ్రామ సభలో వెల్లడించారు. అందుకు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది.భద్రాచలం పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు అందరికీ న్యాయం చేయాలని అధికారులను , స్థానిక శాసనసభ్యులు వేరైనా డిమాండ్ చేయడంతో గ్రామసభను వాయిదా వేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ప్రజల నుంచి వ్యక్తం అవుతున్న అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి తదుపరి కార్యక్రమం ప్రయత్నిస్తామని తాసిల్దారు శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు.

**దివ్యాంగుల కోటాలో డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని వినతి...**

పేదరికమే వారి అర్హతకు అడ్డంకిగా మారింది. ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిసిరే సమయంలో వైద్యుల నిర్లక్ష్యం వలన పుడుతూనే అంగవైకల్యంతోనే జన్మించిన బిడ్డను చూడగానే ఆ తల్లిదండ్రుల ఆనందం క్షణాల్లోనే ఆవిరైపోయింది. వివరాల్లోకెళ్తే భద్రాచలం పట్టణానికి చెందిన ఎస్.కె పీర్ సాహెబ్, షాజహాన్ దంపతులకు 13 ఏళ్ల క్రితం వివాహం అయింది. వీరికి మొదటి కాన్పులోనే ఆడపిల్ల రిజ్వాన జన్మించింది. కాన్పు సమయంలో బిడ్డను బయటకు తీసే సమయంలో తలలోని నరాలు నొక్కుకుపోవడం వలన నరాలు దెబ్బతినటం వలన మానసిక దివ్యాంగురాలుగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో అనేక వైద్యశాలలో చికిత్స చేయించిన నయం కాలేదు.12 ఏళ్లుగా రిజ్వాన మంచానికే పరిమితం అయింది. రెక్కాడితేకానీ డొక్కాడని కుటుంబం . భార్య ,భర్తలు కూలీ పనులు చేసుకుంటేగాని రెండు పూటలు తిండికి గగనం అవుతుంది. కనీసం నోరు తెరిచి ఏదైనా కావాలని అడగలేని నిస్సాయ స్థితిలో రిజ్వాన ఉంది. తల్లి షాజహాన్ కూలి పనులు మానేసి కూతుర్ని కంటికి రెప్పలా చూసుకుంటుంది. భార్య భర్తలు కష్టపడితే గాని కుటుంబం గడవని ఈ రోజుల్లో పీర్ సాహెబ్ సంపాదనతోనే కుటుంబం నెట్టుకు వస్తుంది.

**రిజ్వాన పరిస్థితి చూసి ఇల్లు అద్దెకు దొరకటం కష్టమవుతుంది....**

రిజ్వాన మానసిక దివ్యంగురాలు అన్ని సపర్యలు మంచం పైనే , ఆ కుటుంబం దీనస్థితిని చూసి ఎవరు కూడా ఇల్లు అద్దెకివ్వడం లేదు.ఇచ్చిన అద్దె సరిగా చెల్లించటం లేదనే సాకుతో రిజ్వాన పరిస్థితి చూసి



ఇల్లు ఖాళీ చేయమని పీర్ సాహెబ్ పై వత్తిడి చేస్తున్నారు. తన ఆర్థిక పరిస్థితి వలన సొంత ఇల్లు కట్టుకొలేని పరిస్థితి. తన సంపాదన అర,కొర కూడా పాప వైద్యానికి, ఇంటి అద్దె ,కుటుంబ పోషనకే సరిపోవటం లేదని పీర్ సాహెబ్ ఆవేదన చెందుతున్నాడు.

**డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలి....**

పీర్ సాహెబ్ పరిస్థితి తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే పోదెం వీరయ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ ,స్థానిక అధికారులు మానవీయం కోణంలో ఆ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని, అలా కుదరని పక్షంలో దివ్యాంగుల కోటాలోనైనా రిజ్వానకు డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని ఆ కుటుంబం ప్రభుత్వాన్ని వేడుకుంటుంది.

## నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ కొండలరావు

**- వర్థంతి సభలో నేతలు ఉద్ఘాటన**

**భద్రాచలం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :**నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ కొండలరావు అని, ఆయన స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చిటికెన ముసలయ్యలు అన్నారు.సిపిఎం



మాజీ పట్టణ కమిటీ సభ్యులు, రజక వృత్తిదారుల ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ ఐతంరాజు కొండలరావు 5 వ వర్ధంతి సభ గుంటిపల్లి లక్ష్మీకాంత్ అధ్యక్షతన ఎనిమిదవ వార్డు మనుబోతుల చెరువు కాలనీలో జరిగింది. ముందుగా కొండలరావు స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కొండలరావు చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. బి. నర్సారెడ్డి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముసలయ్యలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ కొండలరావు పేదలకు కూడు, గుడ్డ, నీడ అందుబాటులోకి తేవాలని సిపిఎం జెండా పట్టుకుని ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేశారని అన్నారు. కొండలరావు స్ఫూర్తితో పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక, యలమంచి వంశీకృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, నాదెళ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు, బి. కుసుమ, డి సీతాలక్ష్మి, కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు గౌతమి, డాక్టర్ సందీప్,మానస రాము,శాఖా కార్యదర్శులు అన్నం లక్ష్మీనారాయణ, డి రామకృష్ణ, కుటుంబ సభ్యులు వెంకట్రావు పాల్గొన్నారు.

## 45వ డివిజన్ లో కంటి వెలుగు శిబిరం

**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 28(మనం న్యూస్) :**నగరంలోని 45వ డివిజన్‌లోని మామిళ్లగూడెంలో కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని మేయర్ పునుకొల్లు నీరజ మంగళవారం



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ ఫాతిమ జోహారా, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, నగర ఉపాధ్యక్షులు జక్కుల లక్ష్మయ్య, నాయకులు జక్కుల వెంకట రమణ, డివిజన్ అధ్యక్షులు గుమ్మడి వెల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి వల్లూరి విజయ్ , యూత్ లీడర్ మీన మహేష్ ఆదినారాయణ, దామోదర్ రెడ్డి, ఎక్బాల్, చంద్రకాంత్,యాకూబ్, గుప్తా,కృష్ణ ,మొగిలి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి తండాల్లో సేవలాల్ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలి

**- సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎంపీపీ,అధికారులు.**

**కామేపల్లి, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ అధికారికంగా నిర్వహించారు. మండల తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు వేదిక ప్రాంగణంలో సేవలాల్ మహారాజ్ జయంతి ముగింపు సందర్భంగా బోగ్ బండారో ను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మండల ఎంపీపీ బానోత్ సునీత,మండల తాసిల్దార్ కోట రవి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల బాయ్,మండల ఎంపీడీవో షేక్ సిల్వర్ సాహెబ్ లు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా హాజరైన అతిధులు మాట్లాడుతూ బంజారా లంబాడీల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లంబాడి తండాలో ఘనంగా జరుపుకోవడం జరిగిందని అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సావాలు ఫిబ్రవరి 15 నుండి 28 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో తారాబాయి,



కామేపల్లి సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్ , మద్దులపల్లి ఎంపీటీసీ గబ్రు నాయక్, మండల అధ్యక్షుడు తేజావత్ రాందాస్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు ధరావత్ జ్యోతిబాయ్, ఉప సర్పంచ్ అజ్మీర హర్చన నాయక్ , బానోత్ రాందాస్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి స్వాతి బాయ్, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ నాయక్,బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు అంథొటి అచ్చయ్య, నాయకులు అంగోత్ రవి పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**దమ్మపేట, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో చిన్నంశెట్టి రంగయ్య ఇంటి వద్ద టైలర్స్ డేని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా సీనియర్ టైలర్ బండారి సూర్యనారాయణ చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమం సందర్భంగా టైలర్స్ యూనియన్ అధ్యక్షులు చెవ్వ పోలయ్య మాట్లాడుతూ టైలర్స్ ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని అలాగే అర్హులైన టైలర్స్ కు డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వం ద్వారా లోన్లు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని సీనియర్ టైలర్లకు పెన్షన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు అలాగే టైలర్స్ అందరూ ఏక తాటిపై నిలిచి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు తదనంతరం విలియన్స్ హోబే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అలాగే ప్రతి నెలలో మొదటి వారంలో మీటింగ్ కార్యక్రమాలు ఉంటాయని ప్రతి మీటింగ్ కు టైలర్స్



అందరూ హాజరు అవ్వాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెవ్వ పోలయ్య ఉపాధ్యక్షులు చెవ్వ కొండయ్య ఎస్ కే అనీఫ్ కందుల మారేశ్వరరావు మురహరి నాగరాజు శ్రీరాముల పురుషోత్తం ఎం ప్రసాద్ పానుగంటి రాంబాబు పానుగంటి పోలా రావు భీమా రమణ కొల్లు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఇంజీనియస్ 2023 వేడుకలు




**ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** నగరంలోని స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఇంజీనియస్ 2023 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా॥డి.కృష్ణసుమంత్, యం.డి.జనరల్ మెడిసిన్, పాఠశాల డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణిపాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వారి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు.రెజొనెన్స్ శ్రీనగర్ ఇంజీనియస్2023 లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా॥డి.కృష్ణసుమంత్, యం.డి.జనరల్ మెడిసిన్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి భారతదేశ అభివృద్ధికి దిక్సూచి కావాలని తెలియజేస్తూ సర్ సి.వి.రామన్ భారతదేశ ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకవెళ్ళి 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ చేసి 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన తొలి ఆసియవాసి అంటూ కరోన మహమ్మారికి ప్రపంచమంతా దాసోహం అయినా భారత శాస్త్రవేత్తలు ప్రపంచానికి కరోన



వాక్సిన్ అందించిన భారత శాస్త్రవేత్తల మేధస్సు అమోఘం అంటూ భారతదేశ ఆవిష్కరణలకు ప్రపంచంలో గొప్ప గౌరవం ఉందంటూ 2023 నేషనల్ సైన్స్ డే థీమ్‌గా ఈ సంవత్సరం ''ప్రపంచ సంక్షేమం కోసం ప్రపంచ సైన్స్'' అనే థీమ్‌ను తీసుకుందని ప్రపంచలో అభివృద్ధి చెందుతున్న భారత్ పాత్రను ఇది సూచిస్తుంది అంటూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలకు గొప్ప వేదికను అందించింది అంటూ విద్యార్థులంతా శాస్త్రీయమైన విజ్ఞానాన్ని పొందుతూ బావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరుతూ ఇక్కడికి ఆహ్వానించి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో ఆసియాలో మొదటి నోబెల్ అందుకున్న కాంతిపుంజం, ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న విజ్ఞాన కెరటం, భారతదేశ విజ్ఞాన యోదుడు సర్ సి.వి.రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన సందర్భంగా 1987 నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే జరుపుకుంటున్నామంటూ, సైన్స్ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో కీలకమైనదని విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు ఆలోచింపజేస్తూ ప్రయోగాత్మకంగా రూజువుచేయుటకు రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రోత్సాహన్ని అందిస్తుందని తెలియజేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందిస్తూ ముఖ్యఅతిథికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరికి నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు.స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం కోసం వారిలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీయడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామంటూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందిస్తూ అందరికి నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు , ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ ఇన్‌ఫో పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** నగరంలోని వి.డి.ఓస్ కాలనీ రెజొనెన్స్ ఇన్‌ఫో పాఠశాలలో మంగళవారం సైన్సు ఎక్స్ పో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా సైన్స్ ఆఫీసర్ బి.సైదులు పాల్గొన్నారు. ఈ ఎక్స్‌పో ను పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు, ముఖ్య అతిథి బి.సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బి.సైదులు మాట్లాడుతూ మన రెజొనెన్స్ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించి విద్యార్థులను ప్రశంసించారు. సైన్స్‌కు ఉన్న ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులలో మానసికస్థైర్యం, వ్యక్తిత్వ వికాసం జరగటానికి సైన్స్ నమూనాలను తయారుచేసి, వాటిని ప్రయోగాత్మకంగా చేసి చూపించుట వలన విద్యార్థులలో సృజనాత్మకత శక్తి పెరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర్ వేంకట రామన్ 28-02-1928 న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచిన ఈ రోజును నేషనల్ సైన్స్‌డే గా జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు. భారతదేశపు వైజ్ఞానిక రంగంలో ఏకైక నోబెల్ బహుమతి విజేతగా, భారత రత్నగా మనందరికి సుపరిచితుడు చంద్రశేఖర్ వెంకటరామన్ (సి.వి. రామన్) అని తెలియజేశారు. డైరక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్య అంటే కేవలం మార్కులు, పుస్తకాలు మాత్రమే కాదు, అన్ని రంగాలలో అనేక విధాలుగా నైపుణ్యాన్ని పెంచేదే నిజమైన విద్య. అటువంటి నైపుణ్యాన్ని పెంచేందుకు ఇటువంటి సైన్సు ఎక్స్‌పో శాసాంకేతిక ప్రదర్శనలు ఎంతగానో దోహద-ఎడతాయని, రెజొనెన్స్ ఇన్‌ఫో సైన్స్ ఎక్స్ పో కార్యక్రమంలో విద్యార్థులు చక్కగా ప్రాజెక్టులను తయారుచేసి ఉత్సాహంగా పాల్గొన్నారని తెలియజేశారు. ఈ కా ం ్ య ్ర క ్ వ ్ ం ఎ లో ప్రధానోపాధ్యాయులు మొగల్ అన్వర్‌బేగ్, గోపాలకృష్ణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో వేడుకలు



**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** వి.డి.ఓస్ కాలనీ, సర్వజ్ఞ పాఠశాలలో మంగళవారం సర్వజ్ఞ శ్రీకార్ ద సైన్స్ ఎక్స్ పో- 2023ను నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్ర కుమార్ సర్. సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఈ ఎక్స్‌పో ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సైన్స్ అధికారి సైదులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దైనందిన అవసరాలను సులువగా తీర్చే లైవ్ ప్రాజెక్టులు సమాజా ఉన్నతికి దోహదపడతాయని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న మేదస్సును వెలికితీయడమే సైన్స్‌కున్న ప్రాముఖ్యమని, అన్నారు విద్యార్థులకు శాస్త్రసాంకేతిక విషయాలపై అనురక్తిని కలిగించి, స్ఫూర్తి నింపేందుకు శ్రీకార్ వంటి సైన్స్‌ఎక్స్‌పోలు ఉపకరిస్తాయని ఆ విధంగా విద్యార్థులను ప్రోత్సాహిస్తున్న పాఠశాల యాజమాన్యం అభినందనీయులన్నారు. అనంతరం ఆయన విద్యార్థులు రూపొందించిన పలు వైజ్ఞానిక ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించడమేగాక వారికి పలు ప్రశ్నలు సంధించి జవాబులు రాబట్టారు..ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ నీలిమ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పరిపాలన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# హార్వెస్ట్ విద్యాసంస్థల్లో ఘనంగా సైన్స్ డే సంబరాలు



**ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** భారత భౌతిక శాస్త్ర పితామహుడు, రామన్ ఎఫెక్ట్ సృష్టికర్త, భౌతిక శాస్త్రంలో ప్రపంచ ప్రఖ్యాత బిరుదు ''సర్'' అవార్డ్ గ్రహీత ''సర్. సి.వి. రామన్'' జన్మదినాన్ని పురస్కరించుకొని యావత్ భారతదేశం నిర్వహించుకుంటున్న జాతీయ సైన్స్ డే వేడుకలు తమ విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించుకున్నట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు హార్వెస్ట్ గ్రూఫ్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మారుతున్న ప్రపంచ మనుగడలో సైన్స్ తెచ్చిన విభిన్న మార్పులు, టెక్నాలజీ ఉపయోగాలతో పాటు, సాంకేతికతను వ్యర్థంగా వాడుకునే క్రమంలో ఎదురయ్యే విపరీత పరిణామాలు విద్యార్థినీ, విద్యార్థులు తమ లఘు నాటికల ద్వారా వివరించి ప్రదర్శించి చూపరులను ఆకట్టుకునేలా చేశారు. అనంతరం విద్యా సంస్థల్లో క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్మల్ హృదయ్ పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు



**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** స్థానిక నిర్మల్ హృదయ్ ఉన్నత పాఠశాల యందు మంగళవారం నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వకృత్వ మరియు క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల యందు ఎటువంటి ఆహారం తీసుకుంటే మనం ఆరోగ్యంగా ఉంటామో అలాగే ఎటువంటి ఆహారం తీసుకుంటే అనారోగ్యం పాలవుతమో, వేసవిలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ఇచ్చిపుచ్చుకోవటం వాళ్ళ కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ శ్రీ వంగా సాంబశివరెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ వి సుధాకర్ రెడ్డి , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఏ.పద్మజ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి. శ్రావణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలవండి

## – కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత నామ లేఖ
## – నామ లేఖకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి

**ఖమ్మం, ఫిబ్రవరి 28 (మనం బ్యూరో) :** ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా మహమ్మారి విజృంభణతో, విధి నిర్వహణలో భాగంగా తమ ప్రాణాలు కోల్పోయిన పాత్రికేయ కుటుంబాల పట్ల కేంద్ర ప్రభుత్వం మానవీయంగా స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని బి.ఆర్.ఎస్ లోక్ సభ పక్షనేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వర రావు కోరారు. ఈ మేరకు ఇటీవల ఆయన కేంద్ర సమాచార, ప్రసారాల శాఖా మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ కి లేఖ రాయగా సానుకూలంగా స్పందన లభించింది. నియమ నిబంధనలతో అర్హులైన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వ పథకాల ద్వారా ఆదుకోవాలని గుర్తు చేశారు. అందులో భాగంగా ఖమ్మం నగరానికి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు సత్వరమే జర్నలిస్ట్ వెల్ఫేర్ స్కీమ్ ( జెడబ్ల్యుఎస్) కింద ఆర్థిక సాయం మంజూరు చేసి, వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ఎంపీ నామ నాగేశ్వరరావు తన లేఖలో ఉద్ఘాటించారు. ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పీ రోడ్ లో నివాసం ఉంటున్న కాశం వెంకన్న ఆంధ్రజ్యోతి తదితర దిన పత్రికల్లో జర్నలిస్ట్ గా పని చేశారు. అయితే ఆయన కోవిడ్ తో మృతి చెందారు. తన భర్త కోవిడ్ తో మృతి చెందడం వల్ల తన కుటుంబం చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని, జర్నలిస్ట్ సంక్షేమ పథకం కింద ఆర్థిక



సాయం చేసి, ఆదుకోవాలని వెంకన్న భార్య సుశీల దరఖాస్తు చేసుకున్నారు. అలాగే ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెంకు చెందిన మరో సీనియర్ జర్నలిస్ట్ బైరు కరంచంద్ గాంధీ కూడా మృతి చెందారు. ఆయన భార్య కూడా తనకు ఆర్థిక సాయం అందజేసి, ఆదుకోవాలని దరఖాస్తు చేసుకున్నారు. ఇరు కుటుంబాల వారు నామను కలిసి, తమ పరిస్థితిని వివరించారు. సంబంధిత జర్నలిస్టుల విషయమై కేంద్ర మంత్రి దరఖాస్తులను సత్వరమే పరిశీలించి, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీ నామ కోరిన తర్వాత నేడు కేంద్ర మంత్రి పరిశీలించి త్వరితగతిన మంజూరు చేస్తామని ఎంపీ నామకు లేఖ రాశారు.

# మాంట్ ఫోర్టు హైస్కూల్‌లో సైన్స్ ల్యాబ్ ప్రారంభించిన డీఈఓ

**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక గుట్టల బజార్ నందు గల మాంట్ ఫోర్టు హైస్కూల్‌లో 1976 పూర్వ విద్యార్థి చిగురుపాటి సత్యప్రకాష్ వారి తల్లి అమ్మాజీ జ్ఞాపకార్థం రూ. 2 లక్షల సైన్స్ పరికరాలను ఆనాటి సైన్స్ టీచర్ కీ.శే. బి.ఎస్.జె. సుందర్‌రావు సైన్ ల్యాబ్‌ను డీఈఓ ఇ. సోమశేఖర శర్మ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఆర్జేసీ కృష్ణ మాట్లాడుతూ 1976 బ్యాచ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. సైన్స్ ఫలాలు అందరికీ అందాలనీ కోరారు. అంతకు ముందు సీవీ రామన్, బీఎస్‌జే సుందర్‌రావు అమ్మాజీల చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత 40 సంవత్సరాల నుండి 1976 బ్యాచ్ క్యాష్ అవార్డులు ఇస్తున్నామని 2019-2020, 2021-22 తెలుగు మీడియం విద్యార్థులకు రూ. 22 వేలు క్యాష్ 1976 బ్యాచ్ విద్యార్థులు వంజాకు లక్ష్మీనారాయణరావు, చిగురుపాటి సత్యప్రకాస్, డాక్టర్ గెల్లా







రాజేశ్వరరావు, గార్లపాటి సత్యనారాయణ, సిక్కా స్లీవ్‌రాజ్, టి. ఆనందరావు, ఎం. బాబురావు, గుడ్ల వెంకటేశ్వర్లు, గుంటుపల్లి నారాయణ, యోగానందరావు, చిట్టోజి వెంకటేశ్వర్లు, వెకంట లింగయ్య, బండి విష్ణువర్ధన్, బచ్చు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం కోశాధికారి పి. రమేష్ వందన సమర్పించగా, విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

# బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను వేస్తే చర్యలు

## – మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి

**మధిర టౌన్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** తెలంగాణ, హైద్రాబాదు వారు పట్టణములోని పట్టణపరిశుభ్రత కొరకు మెరుగైన చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశములు జారీ చేస్తున్న సందర్భంలో ప్రస్తుతం వున్న కుక్కల బెడద మరియు విస్తరించు అంటువ్యాధులను దృష్టిలో వుంచుకొని మధిర పట్టణం నందుగల – వెజ్ అండ్ నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాళ్లు, హాస్టళ్లు, వీధులు,బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పారవేసే హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాళ్లు, మాంసాహార దుకాణాలు, ఆసుపత్రులు, హాస్టళ్లు మరియు ఇతర సంస్థల వారికి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి తెలియజేశారు. ఆహారపదార్థాలు డస్ట్‌బిన్స్ వేయకుండా బయటి కాలువలలో, రోడ్లపై మరియు ఖాళీ ప్రదేశములలో చికెన్ మటన్ వ్యర్థాలను షాపు ముందు వేయడం వలన అక్కడ కుక్కల గుంపుగా ఏర్పాడి పట్టణ పౌరులపైన అట్టి కుక్కలు దాడిచేయడం జరుగుతున్నదని పట్టణ ప్రజలు నుండి అనేక పిర్యాదులు వచ్చుచున్నవి. మధిర పట్టణ ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని మధిర పట్టణములోని హోటల్స్, ఫంక్షన్ హాల్ ,మాంస విక్రయదారులు,ప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్టల్స్ యజమానులు మిగిలిన ఆహారపదార్థాలను బయటపడవేయకుండా డస్ట్ బిన్ లో భద్రపరిచి మున్సిపల్ వాహానాలు వచ్చినప్పుడు వారికి



ఇవ్వగలరు మరియు చికెన్, మటన్, ఫిష్ షాపుల యజమానులు చికెన్, ఫిష్, మటన్ వ్యర్థాలను డస్ట్ బిన్ లో భద్రపరిచి మున్సిపల్ వాహానాలు వచ్చినప్పుడు వారికి ఇవ్వగలరు.కావున పట్టణ పరిశుభ్రత మరియు ప్రజారోగ్యమును దృష్టిలో వుంచుకొని ఇట్టి ఆదేశములు జారీచేయనైనది. కావున మధిర పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్టల్స్, రెస్టారెంట్స్, ఫంక్షన్ హాల్స్, హోటల్స్, చికెన్ మటన్ షాపు యజమానులు మిగిలిన ఆహారవ్యర్థములు తగు జాగ్రత్తలు తీసుకొని కుక్కల నివారణలో పురపాలక సంఘమునకు సహకరించవలసినదిగా కోరనైనది. ఇట్టి ఆదేశములు ఉల్లంఘించిన పురపాలక సంఘ నియమనిబంధనలకు లోబడి జరిమాన విధించుటతో పాటు చట్టరీత్య చర్యలు తీసుకోబడుతున్నట్లు మున్సిపాలిటీ కమిషనర్ అంబటి రమాదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నట్టల నివారణతో జీవాలలో ఎదుగుదల

## – పశువైద్యాధికారి డాక్టర్ సంజయ్‌రెడ్డి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** నట్టల నివారణ మందులను అందించడం ద్వారా జీవాలలో ఎదుగుదల బాగా ఉంటుందని పశువైద్యాధికారు డాక్టర్ సంజయ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆచర్లగూడెం గ్రామంలో



ఏర్పాటు చేసిన నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచి రేగూరి శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవాల ఎదుగుదల నిమిత్తం ప్రభుత్వం ఏడాదికి మూడుసార్లు నట్టల నివారణ మందులను పంపిణీ చేస్తుందన్నారు. నట్టల నివారణ మందులతో జీవాలలో మరణాలను సైతం అరికట్టవచ్చు అన్నారు. తద్వారా జీవాల ఉత్పత్తి పెరిగి రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల సహకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు అమరబోయిన బిక్షమయ్య, మాగి సైదయ్య, వార్డ్ మెంబర్లు, మారుతి గోపి లిక్కి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజీ హెచ్ఎస్‌డి గొల్లగూడెం పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ సంబరాలు

**దమ్మపేట, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** సి.వి.రావమన్ జయంతి (సందర్భంగా ) పురస్కరించుకొని గొల్లగూడెం పాఠశాల యందు విద్యార్థుల చేత డ్రాయింగ్ కాంపిటీషన్ మరియు ఎస్సే రైటింగ్,క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి సైన్స్ ఉపాధ్యాయులు బొర్రా పాపయ్య, పూనెం స్వరూప రాణి,ప్రతాప్, కృష్ణ మిగతా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సరోజినీ, తిరుపతమ్మ, జ్యోతి,కన్నమ్మ, రజిని, దుర్గ,భావన,రాజేష్, భాస్కర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ పనులను పరిశీలించిన వార్డ్ కౌన్సిలర్ ధనికుమార్

**మధిర, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డ్ స్టేషన్ రోడ్ లో ఎన్నో రోజులుగా డ్రైనేజ్ సమస్యతో రోడ్లపై నీళ్ల వచ్చి ఇబ్బంది పడుతున్న ప్రజల అవస్థలను తీర్చేందుకు



మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా డ్రైనేజ్ నిర్మాణాలను చేపట్టింది. ఈ నిర్మాణాలని 15వ వార్డ్ కౌన్సిలర్ కోనా ధని కుమార్ మంగళవారం పరిశీలించారు. 15వ వార్డులో మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వార్డ్ కౌన్సిలర్ ధని కుమార్ తెలియజేశారు.

# సర్ సివి రామన్ ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

## – సైన్స్ డే వేడుకలో శీలం వెంకట్ రెడ్డి

**మధిర టౌన్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** మధిర పట్టణంలోని శీలం పుల్లారెడ్డి మెమోరియల్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంగళవారం సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి హాజరై సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సైన్స్ డే సందర్భంగా విద్యార్థులందరికీ స్వీట్లు





పంచిపెట్టారు . అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ సర్ సివి రామన్ ని స్ఫూర్తిగా తీసుకొని చక్కగా చదువుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి,శ్రీహరి,సునీత,డీపీ, నాగరాజు,భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలతో తస్మాత్ జాగ్రత్త

**– అనిమల్ బర్త్ కంట్రోల్ ద్వారా పరిష్కారం**
**– అమృత్ 2.0 ద్వారా మున్సిపాలిటీ 17 కోట్లు నిధులు**
**– మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ**

**మణుగూరు, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్ నందు ప్రదీప్ అనే బాలుడు వీధి కుక్కల దాడుల వలన మరణించిన విషయం అందరికీ తెలిసిన ఇది అత్యంత బాధాకరమైన విషయమని. మణుగూరు మున్సిపాలిటీ వీధుల నందు వీధి కుక్కలు చేస్తున్న దాడులను పరిగణలోకి తీసుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మణుగూరు మున్సిపాలిటీ నందు దాదాపుగా 400 నుండి 500 వీధి కుక్కలు ఉన్నట్లుగా ఒక సమాచారం ఉంది. దీనికిగాను కొత్తగూడెం వారి అనిమల్ బర్త్ కంట్రోల్ ద్వారా మున్సిపాలిటీ పరిధిలోని విధికుక్కల అన్నింటిని తీసుకొని వెళ్లి బర్త్ కంట్రోల్ కొత్తగూడెం వారి దగ్గరకు తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేపిస్తామని కమిషనర్ మీడియా సమావేశంలో తెలియజేశారు. తదుపరి చికెన్ మటన్ మాంసాహార దుకాణదారులు వారి రోజువారి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఏ రోజుది ఆరోజు మాంసాహార దుకాణాల వ్యర్థాలను సేకరించుటకు మున్సిపాలిటీ వారు ఒక వాహనాన్ని కేటాయిస్తాము ఆ వాహనంలో మాంసాహార దుకాణాల నుండి వచ్చే వ్యర్థాలను ఆ వాహనంలో వేసే విధంగా వారికి నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఇలా చేయని దుకాణదారుడు కి 10000 రూపాయల జరిమానా విధిస్తారని కమిషనర్ తెలియజేశారు.



తదుపరి మెప్మా గ్రూపుల ద్వారా వీధి కుక్కల ద్వారా ఎదురయ్యే సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ గ్రూపుల ద్వారా తెలియజేస్తామని గ్రూపులకు మీటింగ్ పెట్టి ప్రజలకు తెలిసే విధంగా వారికి చేస్తామని చెప్పారు.

**అమృత్ 2.0.**

రానున్న వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎదురవకొండ అమృత్ 2.0 పథకం ద్వారా 17 కోట్ల రూపాయల నిధులు మున్సిపాలిటీకి సమకూరుతాయని మీడియా సమావేశంలో కమిషనర్ తెలియజేశారు ఇలా వచ్చిన నిధులతో తాగునీటి సరఫరా వాటర్ ప్రెషర్ పెరిగే విధంగా కొన్నిచోట్ల ఇబ్బందులు ఉన్న దగ్గర వాటి సమస్య పరిష్కరించి త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలియజేశారు.

# పందులతో ప్రాణహాని

**– పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు**



**మధిర, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలో 75 సంవత్సరాల వృద్ధుడిపై పంది దాడి చేసిన సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. మున్సిపాలిటీలోని 17 వార్డులో నివాసం ఉంటున్న వేములకొండ బాలకృష్ణ (75) అనే వృద్ధుడు మంగళవారం ఉదయం రోజువారి పనుల్లో భాగంగా వాకింగ్ చేస్తుండగా ఇంటి పరిసర ప్రాంతాల్లో పందులు చికాకు చేస్తూ ఉండగా వాటిని వెళ్లగొట్టేందుకు ప్రయత్నించాడు. అందులో ఒక పంది వృద్ధుడిపై దాడి చేసి గాయపరిచింది. వృద్ధుడిని ఆసుపత్రికి తీసుకువెళ్లారు. మధిర మున్సిపాలిటీలో పందులు స్వైర విహారం చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతూ ఉన్నాయి. ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న సంబంధిత అధికారులు, కానీ, కౌన్సిలర్లు గాని, చైర్మన్ గాని పందుల నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికే ప్రజల నివాసయోగ్యాల మధ్య తిరుగుతూ ప్రజలను అంటువ్యాధులకు గురి చేస్తుండటం అందరికీ తెలిసిన విషయమే. ఏదో ఒక పెద్ద ప్రమాదం జరిగేంతవరకు మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తూనే ఉంటారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు పందుల నివారణ పై చర్యలు తీసుకొని పందుల నుంచి ప్రజలు రక్షించాలని కోరుతున్నారు.

## వైస్ ప్రిన్సిపాల్ డా.కె.ఎస్.ఎస్ రత్నప్రసాద్‌కు ఘన వీడ్కోలు

**ఖమ్మం, ఫిబ్రవరి 28(మనం న్యూస్) :** ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల లో పూర్వ ప్రిన్సిపాల్ ప్రస్తుత వైస్ ప్రిన్సిపాల్ డా.కె.ఎస్.ఎస్ రత్నప్రసాద్ సంగారెడ్డి తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి కి ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొంది బదిలీ పై వెళుతున్న సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకీరుల్లా అధ్యాపక,అధ్యాపకేతరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన గురించి వక్తలు మాట్లాడుతూ గత 32సంవత్సరాలుగా ఇంగ్లీష్ అధ్యాపకులుగా కొత్తగూడెం, భద్రాచలం, మధిర, ఎస్.ఆర్ బి.జి.ఎన్ఆర్ కళాశాల లో సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బి.వి.రెడ్డి, ఎగ్జామ్స్ కంట్రోలర్ డా.ఎన్.గోపి, అకడమిక్ కోఆర్డినేటర్ డా.జె.రమేష్,కె.యు.ఈ.సి సభ్యులు డా.సీతారాం, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.సత్యవతి వివిధ విభాగాల అధ్యాపకులు ఏ.ఓ మోహన్ రావు ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరాయపాలెం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి

**– తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** కొణిజర్ల మండలం సింగరాయపాలెం రెవెన్యూ పరిధిలోని సాగు భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని గ్రామ రైతులు ఖమ్మం ఆర్డీవో రవీంద్ర నాథ్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ 1959 సంవత్సరం లోనే రైతులు జాగిరిదార్ నుంచి భూములు కొనుగోలు చేసి సాగు దారులు గా ప్రభుత్వం రెవెన్యూ రికార్డుల లో ఉన్నారని అన్నారు. 1974 సిలింగ్ యాక్ట్ లో రైతులకు చెందిన సాగు భూములుగా కూడా జాగిరిదార్ ప్రభుత్వం కు వ్రాతపూర్వకంగా ఇచ్చిన ట్రిబ్యునల్ తీర్పు రైతులకు అనుకూలంగా వచ్చినా నాలుగు దశాబ్దాలుగా రైతులను జాగిరిదార్ వారసులు లిటిగేషన్లు పేరు తో రైతులను వేధింపులకు గురి చేయడం సరికాదని అన్నారు. సింగరాయపాలెం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు



మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరాయపాలెం ఎంపిటిసి అనుమోలు కృష్ణారజన్ రావు,పొట్ల శ్రీనివాసరావు, దొడ్డపనేని కృష్ణారజన్రావు, ఏలూరి శ్రీనివాసరావు, రోషన్ బేగ్, ఖాసిం బేగ్, వెంకటేశ్వర్లు, కట్టా రాంబాబు వందలాదిమంది రైతులు పాల్గొన్నారు

## పేంద్ర గోపులు కుటుంబానికి అండగా నిలిచిన రైతు సత్తి నర్సయ్య

**–అంత్యక్రియలకు, దిశ దశ కార్యక్రమాలకు రూ.65 వేల రూపాయల విరాళం అందజేత**



**రఘునాథపాలెం, ఫిబ్రవరి 28(మనం న్యూస్) :** మండలంలోని చిమ్మపూడి గ్రామానికి చెందిన పేంద్ర. గోపులు అనే నిరుపేద, అభాగ్యుడు, మతిస్థిమితం కోల్పోయి ప్రమాదవశాత్తు మరణించాడు. అదే గ్రామానికి చెందిన సత్తి.నర్సయ్య అనే రైతు స్పందించి దహన సంస్కారాలకు, దిశ దశ కార్యక్రమాలకు తన వంతుగా రూ.65 వేలు ఆర్థిక సహకారం అందించారు. ఇలా అకస్మాత్తుగా ప్రమాదవశాత్తు చనిపోవడం చాలా బాధ కలిగించిందని, తన వంతుగా గోపులు దహన సంస్కారాలకు, దిశ దశ కార్యక్రమాలకు 65 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించినట్లు రైతు సత్తి.నర్సయ్య, ఆయన కుమారుడు సత్తి.మోహన్ రావులు వెల్లడించారు. వారిని గ్రామ పెద్దలు, ప్రజలు అభినందించారు.

**శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో**

# ఖానాపురం పాఠశాల విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ

**వైరా టౌన్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్ ) :** వైరా మండలం ఖానాపురం యుపిఎస్ పాఠశాలలో ఇంపాక్ట్ ఫౌండేషన్, శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ మరియు పాఠశాలలోని పిల్లలందరికీ ఎగ్జామ్ పాడ్స్ మరియు పెన్నులు శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ అధినేత శ్రీ వత్సవాయి రవి ఆధ్వర్యంలో సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ గాలి వెంకటాద్రి అందించడం జరిగింది. మోటివేషన్ టీచర్ గా షేక్ ఖాదర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణను అలవర్చుకోవటం సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగటం కోసం విద్య ఎంతగానో తోడ్పడుతుందని ఈరోజు సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు అనేక రకాల ప్రాజెక్టులు తయారు చేసుకుని వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు సైన్స్ ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రామకృష్ణ, జిల్లా కోఆప్షన్ సభ్యులు లాల్ మహమ్మద్ , గ్రామ పెద్దలు కురుగుంట్ల



శ్రీనివాసరావు , గాలి నరసింహారావు , తోట కృష్ణయ్య తోట ఉసేన్, శీలం విష్ణువర్ధన్ రెడ్డి, గాలి రామకృష్ణ ,పెద్ద ప్రోలు రామకృష్ణ, షేక్ తాజుద్దీన్,బొప్పన రాజేంద్రప్రసాద్ వీరపనేని కిషోర్ షేక్ మోహిన్ పాషా మరియు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

**ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28(మనం న్యూస్) :** నగరంలోని ఎస్.ఆర్.బి.జి. ఎన్.ఆర్ కళాశాల లో మంగళ వారం కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకీరుల్లా అధ్యక్షతన జువాలజి విభాగం



విద్యార్థులు వివిధ మానవ రక్తప్రసరణ వ్యవస్థ నాడీ మండలం పోస్టర్ల ప్రదర్శన ఏర్పాటు చేశారు. మైక్రోబయాలజీ విభాగం విద్యార్థులు నాలుగు వందల మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ నిర్ధారణ పరీక్షలు చేయగా, ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో విశ్రాంత ఫిజిక్స్ అధ్యాపకులు మారంరాజు జగన్మోహనరావు ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకం

**– ఎస్పీ డాక్టర్ వినీత్ జి – జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో డీ–మొబిలైజేషన్ పెరేడ్ నందు ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ**

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 28 (మనం ప్రతినిధి) :** పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో జిల్లా సాయుధ దళ విభాగంలో జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల విధులు నిర్వర్తించే ఏఆర్ అధికారులు, సిబ్బందికి గత 15 రోజులుగా మొబిలైజేషన్లో భాగంగా వారి విధులలో తిరిగి శిక్షణను పొందిన సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమం డీ–మొబిలైజేషన్ కు మంగళవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు ఆధ్వర్యంలో ప్రణాళిక ప్రకారం ఈ డీ–మొబిలైజేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్పీ జిల్లా సాయుధ బలగాల విభాగం తరపున పరేడ్ కమాండర్ ఆర్ఐ దామోదర్ నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 04 ప్లాటున్స్ ద్వారా జరిగిన మొబిలైజేషన్ పరేడ్ ను ఎస్పీ వీక్షించారు. అనంతరం జిల్లా డాగ్ స్క్వాడ్ లో పని చేస్తున్న జాగిలాల ప్రతిభను ప్రదర్శించారు. స్క్వాడ్ డ్రిల్, లాఠీ డ్రిల్, మాబ్ ఆపరేషన్ తదితర అంశాలపై ఏఆర్ సిబ్బంది తమ విధుల తీరును వ్యక్తపరుస్తూ గత 15 రోజులుగా వారు తీసుకున్న శిక్షణను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో ఏఆర్ విభాగం యొక్క పాత్ర చాలా కీలకమని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పరోక్షంగా, ప్రత్యక్షంగా




ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు ఎంతగానో కృషి చేస్తున్నారని తెలియజేశారు. జిల్లాలో వివిధ రకాల విధులను నిర్వర్తిస్తూ, సంవత్సరంలో ఒకసారి అందరూ కలిసి ఆయా విదులలో తమ అనుభవాలను పంచుకుంటూ, క్రమశిక్షణతో ముందుకెళ్లడానికి ఈ మొబలైజేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నిరంతరం ప్రజాసేవలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పోలీస్ శాఖలో విధులను నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లా సాయుధ విభాగంలోని పోలీస్ అధికారులు,సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.

# ప్రీతి ఆత్మహత్యకు కారకులైన నిదితులను తక్షణమే ఉరి తీయాలి

**– కుటుంబానికి రూ. 50లక్షలు నష్ట పరిహారం – వారి కుటుంబంలో ఒకరికి ఉద్యగం ఇవ్వాలి.**
**– ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు, ఏఐఎస్ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ ప్రజా సంఘాల డిమాండ్..**

**భద్రాచలం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** ర్యాగింగ్ కు బలి అయ్యిన ప్రీతి కు , ప్రీతి కుటుంబానికి న్యాయం జరగాలని మహిళ సంఘం, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాల నందు ర్యాగింగ్ భూతం దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఈ మేరకు ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ నిన్న వరంగల్ లో జరిగిన ర్యాగింగ్ కారణం గా మెడికల్ చదువుతున్న విద్యార్థిని ప్రీతి నాయక్ మనస్తాపానికి గురి అయ్యి మరణించడం జరిగింది.తను చనిపోవడానికి కారకులైన వారిని వెంటనే ఉరి తీయాలని ఇలాంటి అఘుత్యలను మానభంగాలను అరికట్టాలంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ ప్రతిష్టాత్మక ఆంక్షలు విధించాలి .ప్రీతికి జరిగిన అన్యాయం మరో కుటుంబానికి జరగకుండా చర్యలు తీసుకోవాలని తక్షణమే ప్రీతి కుటుంబానికి 50 లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ




కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు ముువ్వ రామలక్ష్మి ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దానియేలు ప్రదీప్,కొలిపాక శివ ,భరణి ,హరీష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మారెడ్డి గణేష్ , పట్టణ నాయకులు ప్రమోద్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఘన చరిత్ర మోడీది

**– ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముసుకు శ్రీనివాసరెడ్డి**

**మణుగూరు, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపుమేరకు ప్రజాగోస బిజెపి భరోసా అనే కార్యక్రమాన్ని మణుగూరు పట్టణంలోని సుందరయ్య నగర్ శక్తి కేంద్రం నందు శక్తి కేంద్ర ఇంచార్జ్ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు సభకు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన , మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్. ఐ కార్ రీసర్చ్ బోర్డ్ మెంబర్ ముసుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కరోనా కష్టకాలం నుండి నేటి వరకు ప్రతి మనిషికి ఐదు కిలోల ఉచిత రేషన్ అందిస్తున్నది కేంద్ర ప్రభుత్వం అని పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఘనచరిత్ర నరేంద్ర మోడీ అని కేంద్రం.ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ లాంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రప్రభుత్వం అడ్డుకుంటుందని ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తానని చెప్పిన కేసీఆర్ తన ఇంట్లో నాలుగు ఉద్యోగాలు ఇచ్చుకోవడంతోనే సంతోషపడుతున్నారని తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిని దళితున్నే చేస్తానన్న సీఎం మాట మార్చి తను సీఎం కావడం ప్రజలు గమనించాలని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే కాంగ్రెస్ లో గెలిచి కేవలం నియోజకవర్గం అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నారని చెప్పిన ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో విఫలమయ్యారని, ఎమ్మెల్యే రేగా కాంతారావు తనను తన అనుచరులను అభివృద్ధి పరచుకోవడంలో ముందున్నారని రాబోవు ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి గోల్కొండ మీద కాషాయ జెండా ఎగరవేయాలని ప్రజలకు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్. బూత్ అధ్యక్షులు తమ్మిశెట్టి శ్రీనివాస్. పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ట నారాయణమూర్తి. బీర రమేష్ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యులు లింగంపల్లి చైత్రిక దేవి . సీనియర్ నాయకులు వాక రాజారావు .మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




# డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

**భద్రాచలం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్ ) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన చార్యులు డి భద్రయ్య అధ్యక్షతన జాతీయ విజ్ఞాన దినోత్సవ కార్యక్రమం గత నాలుగు రోజులుగా విద్యార్థు లకు పలు పోటీలు నిర్వహించి నేడు బహుమతి ప్రధానం , వేడుకలు నిర్వహించారు. జాతీయ విజ్ఞాన దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల పూర్వ ప్రధాన చార్యులు తిప్పన సిద్దులు ని సన్మానించారు .కళాశాల ఫిజికల్ సైన్స్ ఇంచార్జ్ డి వీరన్న , అకాడమిక్ కోఆర్డినేటర్ కామేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ విజ్ఞాన దినోత్సవం...

**– మనిషిని చీకట్లో నుంచి వెలుగులోకి తీసుకెళ్లే సాధనమే సైన్స్..**

**దుమ్ముగూడెం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** ఈరోజు స్థానిక నరసాపురం గ్రామంలో సూది రెడ్డి నాగిరెడ్డి ఆది లక్ష్మమ్మ మెమోరియల్ ఉన్నత పాఠశాల యందు జాతీయ సైన్స్ డే సందర్భంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వము, డ్రాయింగ్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు చేసినటువంటి వివిధ సైన్స్ ప్రయోగాలు ప్రాజెక్టులను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని తిలకించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి కాంతారావు, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులను ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వారు సైన్స్ డే ప్రాముఖ్యత సివి రామన్, ఆవిష్కరణలు నిత్యజీవితంలో సైన్స్, ఉపయోగాలు వివరించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుల వారిచే బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు జివి రాంప్రసాద్ .కే గాంధీ మైఖేల్ .ప్రసాద్ శ్రీనివాసరావు తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు ఎంతో ఆహ్లాదంగా పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**– ముఖ్య అతిథులుగా పాల్గొన్న టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్**

**మధిర, ఫిబ్రవరి 28 (మనం న్యూస్ ):** స్థానిక శ్రీచైతన్య పాఠశాల జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సైన్స్ ఎక్స్పో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మధిర టౌన్ ఎస్ఐ ఎస్ సతీష్ కుమార్ పాల్గొన్నారు. వారితో పాటుగా పాల్గొన్న మండల విద్యాధికారి ఎం. ప్రభాకర్విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞానదాయకమయిన ప్రాజెక్ట్స్ ప్రత్యేక ఆకర్షణగా అన్నారు .ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థులకు, సైన్స్ ఉపాధ్యాయులకు అభినందనలు తెలియచేసారు.ప్రిన్సిపల్ ఆకెళ్ళ భారతి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి శాస్త్రజ్ఞులుగా ఎదగాలని, భారత దేశ కీర్తి నలుదిశలా వ్యాప్తి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జోనల్ అకాడమిక్ కో ఆర్డినేటర్ కృష్ణారావు, అకడమిక్ డీన్ గూడేల్లి నరేష్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సాత్విక జన్మదినం సందర్భంగా గద్దల ఏడుకొండలకు ఆర్థిక సాయం అందజేత

**బోనకల్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** మండలంలో జానకిపురం గ్రామంలో బీఎస్పీ మండల ఉపాధ్యక్షులు. కూతురైనటువంటి సాత్విక జన్మదిన వేడుక సందర్భంగా మానవసేవే మాధవసేవ అనే మానవతా దృక్పథంతో మంగళవారం జానకిపురం గ్రామానికి చెందిన బ్రెయిన్ ట్యూమర్ అనే వ్యాధితో బాధపడుతున్నటువంటి .గద్దల ఏడుకొండలు (సన్నీ) కి తన వంతు ఆర్థిక సహాయపడడం జరిగింది. బీఎస్పీ మండల ఉపాధ్యక్షులు అంతోటి శివ ఈ సందర్భంగా మాట్లాడుతూ తోటి మనుషులకు నిస్వార్థంతో సహాయం చేసినప్పుడు మాత్రమే మానవీయ బంధాలు విలువలు పెంపొందించిన వాళ్లం మరియు భావితరాలకు స్ఫూర్తినిచ్చిన వాళ్ళం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా గ్రామ సర్పంచ్ చిలుక వెంకటేశ్వర్లు ,బీఎస్పీ చింతకాని మండల అధ్యక్షుడు రమేష్ , సురేష్ రమేష్ నాయక్ .అంతోటి వంశి.కోటా.శ్రీకాంత్ వర్మ.స్థానిక పెద్దలు, యువత.వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలకై.. చలో హైదరాబాద్

**– సిఐటియూ జిల్లా నాయకులు వశపొంగు వీరన్న..**
**– సిఐటియూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల బహిరంగ సభ**
**– కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి**
**– సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు అందడం లేదని కార్మికుల ఆవేదన**
**– జీతాల పెంపుదలకై పంచాయతీ కార్మికులు ఆందోళన బాట**



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీఐటీయు ఆద్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన చలో హైదరాబాద్ బహిరంగ సభ కార్యక్రమానికి తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి, ముజాహిద్ పురం, జూపెడ, బచ్చోడు, హస్నాబాద్ సుబ్లేడు, రఘునాధపాలెం గ్రామాల నుంచి గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా సీఐటీయు ఖమ్మం జిల్లా నాయకులు వశపొంగు వీరన్న మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేసి, రెగ్యులర్ చేయాలని కోరారు. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.పంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా జీతా లు ఇవ్వడం లేదని.పంచాయతీల అకౌంట్లలో పైసలు ఉన్నా ప్రభుత్వం నిధులను ఫ్రీజింగ్ చేయడంతో ట్రెజరీకి పంపిన చెక్కులు క్లియర్ కాకపోవడం వల్ల పంచాయతీ కార్మికులకు, సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు అందడం లేదని ఆవేదన చెందారు.ఇచ్చే అతి తక్కు వ జీతాలు కూడా నెలనెల రాకపోవడంతో పూటగడవడం కూడా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల స్థానికంగా సెక్రెటరీలు, సర్పంచ్లు సర్దుబాటు చేస్తున్నారని.జీతాలు రాక కొందరు కార్మికులు అప్పులు చేసి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని.జీతాల పెంపుదలకై పంచాయతీ కార్మికులు ఆందోళన బాట పడుతున్నారని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీ వర్కర్లపై చేస్తున్నటు వంటి నిర్లక్ష్య దోరణిని మార్చుకోకపోతే గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్.కె బషీర్, సుంకి సంగయ్య, మల్సూర్ ఆలీ, మధు, నాగేష్, గణేష్, సతీష్, కస్నా, రాము, రాందాస్, సురేష్, సునీల్, సుధాకర్, బద్రు, రవి, మల్సూర్, బద్రు, నల్లగట్టు బిక్షం, కొండ్రబిక్షం తదితర గ్రామపంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో.. పాఠశాలలు కీలక పాత్ర

**– .పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్రావు..**
**– సివి రామన్ 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్న జ్ఞాపకార్థంగా సైన్స్ డే వేడుకలు.**
**– 1930లో భౌతిక శాస్త్రంలో సివి రామన్ కు నోబెల్ బహుమతి.**
**– నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి ఆసియా వ్యక్తిగా సివి రామన్.**
**– ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు**
**– శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడానికి ఒక అద్భుతమైన మార్గం**
**– పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్లు, సైన్స్ క్విజ్లు, సైన్స్ ప్రాజెక్టు, సైన్స్ ఫెయిర్లు వంటి వివిధ కార్యకలాపాలు నిర్వహించారు**

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం, కాకరవాయి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్రావు మాట్లాడుతూ 1928లో భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ చంద్రశేఖర వెంకట రామన్, రామన్ ఎఫెక్టు కనుగొన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారని రామన్ ఎఫెక్ట్ అనేది ఒక కాంతి పుంజం మాధ్యమం గుండా వెళ్లి చెల్లాచెదురుగా ఉన్నప్పుడు తరంగదైర్ఘ్యంలో మార్పుకు కారణమయ్యే దృగ్విషయంఅని.ఈ ప్రభావం యొక్క ఆవిష్కరణ 1930లో సర్ సివి రామన్కు భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని సంపాదించిపెట్టిందని , ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్న మొదటి ఆసియా వ్యక్తిగా ఆయన పేరు పొందారని విద్యార్థులకు తెలియజేశారు,సైన్స్ క్విజ్ అనేది విద్యార్థుల శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పరీక్షించే మరియు కొత్త వాస్తవాలు, సమాచారాన్ని తెలుసుకోవడానికి వారికి సహాయపడే మరో ఉత్తేజకరమైన కార్యక్రమమని,అలాగే విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయని . పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం విద్యార్థులను శాస్త్రీయ భావనలను అన్వేషించడానికి, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడానికి ఒక అద్భుతమైన మార్గంఅని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్లు, సైన్స్ క్విజ్లు, సైన్స్ ప్రాజెక్టు, సైన్స్ ఫెయిర్లు వంటి వివిధ కార్యకలాపాలు నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలు నిర్వహించే అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ఒకటి.విద్యార్థులు వారి శాస్త్రీయ నైపుణ్యాలు, జ్ఞానాన్ని ప్రదర్శించడానికి వారి వినూత్న శాస్త్రీయ ప్రాజెక్టులు నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సైన్స్ టీచర్ సరస్వతి, గీతా, మౌనిక, శ్రీదేవి, వసంతరావు, శివరావు, శ్రీనివాస రావు, హరికృష్ణ, రామారావు, బసవయ్య, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వామపక్షవాది పుచ్చకాయల నర్సింహారావు మృతి

**– సంతాపం ప్రకటించిన సి.పి.ఎం. జిల్లా కమిటి**

**ఖమ్మం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** వామపక్షవాది, అభ్యుదయవాది పుచ్చకాయల నర్సింహారావు ఈరోజు మధ్యాహ్నం ఖమ్మం నగరం లోని సరిత క్లినిక్ సెంటర్ లో ఆయన కుమారుడు ఇంటి వద్ద మరణించారు. ఆయన మృతికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సంతాపం, సానుభూతిని తెలియజేశారు. ఆయన మరణవార్త తెలుసుకొని ఖమ్మంలోని ఆయన కుమారుడు పుచ్చకాయల వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్ళి నర్సింహారావు మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మధిర మండలం, మడుపల్లి గ్రామ నివాసి అయిన నర్సింహారావు వామపక్ష పార్టీలు నిర్వహించిన అనేక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. ఆయన కుమారుడు పుచ్చకాయల వెంకటేశ్వర్లు రిటైర్డ్ టీచర్, ఆలిండియా పెన్షనర్స్ యూనియన్ జిల్లా నాయకులుగా పనిచేస్తున్నారని తెలిపారు. నర్సింహారావు మృత దేహాన్ని సందర్శించిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావుతో



పాటు, బివికె మేనేజర్ వై.శ్రీనివాసరావు, నాయకులు విడిఎంవి ప్రసాద్, ఎస్.కె.అఫ్జల్, కళ్యాణం నాగేశ్వరరావు, వీరబాబు, పి.నాగేశ్వరరావు, గోపి, మల్లిఖార్జునావు తదితరులు నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వ్యవసాయ రంగానికి సరిపడ నీళ్లు అందించలేని ప్రభుత్వం అవసరమా ?

**– జిల్లా మంత్రి, చైర్మన్ నిర్లక్ష్యంతో పాలేరు జలాశయం అడుగంటింది**
**– నీటి నిల్వ చేయాలనే ఆలోచన లేని పాలకులు అవసరమా?**



**బోనకల్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** సాగర నీళ్ల సమస్యతో వందల ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న పంట ఎండిపో తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గా రావు అన్నారు. సమస్యను ఎన్నిసార్లు అధికారుల ముందు ఎన్నిసార్లు విన్నవించిన నీటి సమస్య మాత్రం ఏమాత్రం తీర్చడం లేదని వారిని అడిగితే అంటి ముట్టని సమాధానాలు చెప్తున్నారని మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేయడం జరిగింది.మండల పరిధిలోని బోనకల్ బ్రాంచ్ కెనాల్ ఆయకట్టు కింద సుమారుగా 35 వేల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు సాగు చేయడం జరిగింది. సాగు చేసిన నాటినుండి ప్రస్తుతం వరకు మండల రైతన్నలు నీరు కోసం రోడ్ ఎక్కని రోజు లేదు అడగని అధికారి లేడు. అయినా అధికారుల్లో ఏమాత్రం చలనం లేదు, బిబిసి కి 1365 క్యూసెక్కుల నీరు రావాల్సి ఉండగా ప్రతిసారి కేవలం 800 క్యూసెక్కుల అరకొర నీటిని విడుదల చేస్తూన్నారని అన్నారు. జిల్లాలో బాధ్యతమైన పదవిలో ఉన్న మంత్రి,చైర్మన్లు రైతు సమస్యలను గాలికి వదిలేసి వారి ప్రచార ఆర్భాటాలకు సమయం కేటాయిస్తున్నారే తప్ప ఏనాడు రైతు సమస్యలనూ,నీటి సమస్యను పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఈ సమావేశంలో దుయ్యబట్టారు.పాలేరు జలాశయం అడుగంటుతుంటే కనీసం సోయ లేకుండా ఉండటం ఏమిటని వాళ్లు ప్రశ్నించారు.వారబంది ముగిసి 26వ తేదీన విడుదల కావలసిన నీళ్లు మూడు రోజులుగా జాప్యం చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వారబంది మీద రెండు మూడు రోజులు అదనంగా రైతులకు పంపిణీ చేసి వారిని ఆదుకోవాలని లేకపోతే రైతు నష్టపోయి అప్పులకోరికి పోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు నల్లమోతు సత్యనారాయణ,కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు,సర్పంచులు ఎర్రంశెట్టి సుబ్బారావు, ములకారపు రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుభూక్యా భద్రు నాయక్ గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జీవో 59పై బంధంపల్లి గ్రామస్తులతో చర్చించిన డిప్యూటీ తహసీల్దార్

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం 59 జీవో విడుదల చేయడం పట్ల బంధం పల్లి దమ్మాయిగూడెం హైదర్ సాయి పేట తెట్టలపాడు పైనంపల్లి పాతర్లపాడు గ్రామస్తులు క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నారు దరఖాస్తు చేసుకున్నా లబ్ధిదారులకు ఒక్కో ఇంటికి క్రమబద్ధీకరణ కింద 64 మందికి 30000 నుండి 9 లక్షల రూపాయలు కట్టాలని సమాచారం రావడంతో అవాక్కయ్యారు దీంతో బంధం పల్లి దమ్మాయిగూడెం గ్రామస్తులు జిల్లా కలెక్టర్కు సోమవారం ఫిర్యాదు చేశారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆ గ్రామాలకు వెళ్లి వారితో చర్చించాలని ఆదేశించడంతో మంగళవారం డిప్యూటీ తాసిల్దార్ కనకం నరసింహారావు ఆయా గ్రామాలకు వెళ్లి అక్కడి గ్రామస్తులతో చర్చించారు ఈ సందర్భంగా గ్రామస్తులు నిరుపేదలైన మేము అంత డబ్బు కట్టలేమని రాష్ట్ర ప్రభుత్వం మాపై జాలి చూపించాలని వేడుకొన్నారు డిప్యూటీ తాసిల్దార్ వెంట సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బైరి నరేష్‌పై బిజెపి, ఆర్ఎస్ఎస్ గుండాల దాడిని ఖండించండి

**– సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ – సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ నాయకులు ఎం గిరి**

**బోనకల్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** భారత నాస్తిక సమాజ రాష్ట్ర అధ్యక్షులు బైరి నరేష్ పై వరుసగా జరుగుతున్న దాడుల్ని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు విజ్ఞప్తి గత రెండు నెలల క్రితం అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో నరేష్ మాట్లాడుతూ అయ్యప్ప జననం గురించి హేళనగా మాట్లాడాడని తప్పుడు కేసు పెట్టి జైల్లో నిర్బంధించారు బెయిల్ పై 48 రోజుల తర్వాత బయటికి వచ్చిన అనంతరం తన కార్యాచరణ కొనసాగిచ్చే భాగంగా ఆరోజు జరిగిన ఘటనపై వారి సంఘం సభ్యులు అందరూ కలిసి ప్రెస్ మీట్ లోవివరించారు ఎవర్ని కించపరిచే ఉద్దేశం లేదని చెప్పినప్పటికీ మరలా నిన్న పోలీసుల సమక్షంలో దాడి జరగటం చూస్తుంటే తెలంగాణ రాష్ట్రాన్ని హిందూ బ్రాహ్మణయ్య శక్తులు కుట్రలతో రాష్ట్రాన్నిరావణ కష్టంగా మార్చే అవకాశం ఉందనిపిస్తుంది తెలంగాణ రాష్ట్రంలో ఈ మతన్వాద శక్తుల్ని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నం ఉత్తర భారత దేశంలో చేసినట్లు ఈ ప్రాంతంలో కూడా చేయాలని మత కలహాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపు కోవాలని చూస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్రలను చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు సాగనయ్యరనిఆయన అన్నారు తక్షణమే నరేష్ పై పోలీసులు సమక్షంలో దాడి చేసిన మతోన్మాద అరాచక శక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నరేష్ ఆత్మ రక్షణ కోసం లైసెన్స్ ఆయుధాన్ని ఇవ్వాలని కోరుతున్నాం సమాజంలో దేవుడు దయ్యం మూఢనమ్మకాల పేరుతో ప్రజలను అంధకారం వైపు మళ్లించే కుట్ర చర్యలు మానుకోవాలని సమాజం లో శాస్త్రీయమైన ఆలోచనలు పెంపొందించే విధంగా అందరు పాటుపడాలని పౌరులకు రాజ్యాంగం ఆర్టికల్ 51 ఏ హెచ్ నిర్దేశిస్తుందని గుర్తు చేశారు ఇది నరేష్ పై దాడి కాదని బావ ప్రకటనస్వేచ్ఛపైన భారత ప్రజాస్వామ్య పై దాడిగా చూడాలి అన్నారు.

# పొత్తులు ఉన్నా లేకున్నా సిపిఐ ఎన్నికల బరిలో పోటీ చేస్తాం

### – గ్రామాల్లో బూత్ కమిటీలు వేయాలి – సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య

**మణుగూరు, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :**
పొత్తులు ఉన్నా లేకున్నా పినపాక నియోజకవర్గం లో సిపిఐ ఒంటరిగా నైనాపోటీ చేస్తుందని, దీనికి గ్రామాల్లో బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య పిలుపునిచ్చారు.మంగళవారం నాడు మణుగూరు సిపిఐ కార్యాలయంలో మండల పట్టణ కౌన్సిల్ సమావేశం ఎంపీటీసీ కామ్రేడ్ కామిశెట్టి రామారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బి అయోధ్య హాజరై మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం అభివృద్ధికి సిపిఐ పార్టీ ఎమ్మెల్యే ఎంపీలు కృషి చేసారని నియోజకవర్గంలో ప్రతి గ్రామంఅభివృద్ధిలో పార్టీ కృషి చేసిందని వారు అన్నారు. సిపిఐ పార్టీ పట్ల ప్రజలకి మంచి నమ్మకం, ఆదరణ ,ఉందన్నారు. మణుగూరు మండలంలో కొంతమంది నాయకులు భూ ధందాలు చేస్తూ అమాయకమైనటువంటి ప్రజలను వేధిస్తూ ,ఇబ్బందులు గురి చేస్తున్నారని , రోజురోజుకీ వీరి ఆగడాలు ఎక్కువయ్యాయని ఇలాంటి వారికి సిపిఐ పార్టీ ద్వారా బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది అన్నారు.మండలంలో వస్తున్నటువంటి అభివృద్ధి పనులు అన్ని ప్రాంతాల, అభివృద్ధికి కృషి చేసేలా ఉండాలి కానీ కేవలం అధికార పార్టీ వారికి మాత్రమే చూడడం సరైనది కాదని వారన్నారు.మార్చి మూడో తేదీ నుండి మణుగూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో నెలకొన్నటువంటి సమస్యలపై సిపిఐ పార్టీ గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలను అడిగి, తెలుసుకొని, పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడానికి సమయత్తం కావాలని, వీటితోపాటు గ్రామాల్లో బూత్



కమిటీలు ఏర్పాటు చేయాలని వారు సూచించారు.ఈ సమావేశంలో సిపిఐ పిన పాక నియోజకవర్గం కార్యదర్శి పుల్లారెడ్డి ,మహిళా సమైక్య జిల్లా కార్య దర్శి మున్నా లక్ష్మీకుమారి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. లక్ష్మీనారా యణ ,సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు , గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు, జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు అక్కి నరసింహారావు ,తోట రమేష్, కార్యవర్గ సభ్యులు జక్కుల రాజబాబు, చింతల దశరథం,, ఎస్వి నాయుడు, రాయల బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# చదవడానికి పైసలు లేక ఆర్థిక ఇబ్బందులు

### – దాతల కోసం ఎదురుచూపు...

**కరకగూడెం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):**



చదువుకోవాలని ఒకవైపు ఆరాటం మరోవైపు ఆర్థిక ఇబ్బందులు కలిసి చదువుకు దూరమయ్యే పరిస్థితి ఆర్థికదాతల కోసం ఎదురుచూపు . వివరాల్లోకెళ్తే కరకగూడెం మండలం పరిధిలోని కన్నాయిగూడెం గ్రామపంచాయతీకి చెందిన ఊకే ప్రవళిక. తండ్రి కేశవరావు, రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి, అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించిన ప్రవళిక నవోదయ సెంట్రల్ స్కూల్ పదవ తరగతి పాసై నవోదయ సెంట్రల్ కాలేజీలో ఇంటర్ పూర్తి చేసింది. డాక్టర్ రాజేంద్రప్రసాద్ సెంట్రల్ అగ్రికల్చర్ యూనివర్సిటీ బీహార్ (పట్న)లో బీఎస్సీ అగ్రికల్చర్ సీటు సంపాదించినప్పటికీ ఆర్థిక పరిస్థితులు వెంటాడు ఉండటంతో కాలేజీకి పోలెని పరిస్థితి. తల్లిదండ్రులను పైసలు డబ్బులు అడగ లేక, చదవలేక సతమతమవుతూ దాతల కోసం ఎదురుచూస్తుంది. దాతలు ఎవరైనా సాయం చేసేవారు.ఈ నెంబర్ కి.6303249277, తండ్రి కేశవరావు నెంబర్లకు ఆర్థిక సాయం అందించగలరని వారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# పర్ణశాల రామయ్యను దర్శించుకున్న కొండబాల..

**దుమ్ముగూడెం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :**



తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సమస్త చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు కుటుంబ సమేతంగా రాములవారిని దర్శించుకున్నారు .వీరి వెంట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొత్తూరి సీతారామారావు .వాగ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన కొమరం వారి ఇలవేల్పు రెక్కల రామక్క జాతర

### – దేవతలు దిగి వచ్చేలా ఏర్పాట్లు

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :**
మండల కేంద్రంలోని మర్కోడ్ గ్రామపంచాయతీలో గల పెద్దూరు గ్రామంలో అతి పురాతన కాలం నుంచి కొలువై ఉన్న శ్రీ రెక్కల రామక్క తల్లి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా మంగళవారం ప్రారంభమైంది, చల్లని తల్లి కోరిన వారి కోరికలు తీర్చే రెక్కల రామక్క జాతర అతి పురాతన కాలం నుండి కొమరం వంశీయులు దేశ నలుమూలల నుంచి విచ్చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకునీ ఆ తల్లి ఆశీస్సులను పొందడం జరుగుతుంది. రెక్కల రామక్కతల్లి మహా జాతర 03-03-2023మంగళవారం జాతర క్ర దించుట, దేవతకు కుంకుమ పూజ, గుడి మేలుకొలుపు తో మొదలుపెట్టి రెండవ రోజు బుధవారం ఒక్క పొద్దు దేవత గుట్ట నుండి గర్భగుడి కి చేరును, మధ్యాహ్నం 3 గంటలకు ఎదుర్కోలు 6 గంటలకు గర్భగుడి కి చేరును, మూడవరోజు గురువారం 2 గంటలకు వనదేవత పాండవుల గుట్ట నుండి గుడికి వచ్చును, మధ్యాహ్నం 12 గంటలకు గంగాస్థానం 4 గంటలకు



కళ్యాణం జరుగును, నాలుగో రోజు శుక్రవారం రెక్కల రామక్కతల్లికి భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో వారి ముడుపులు చెల్లించి మొక్కులు తీర్చుకొనుట, ఐదవ రోజు శనివారం తల్లి గుడి నుండి జన సమూహం నడుమ బయలుదేరి గుట్టకు వెళుతుంది.

# రామాలయంలో ప్రధాన ఆస్థాన పురోహితుడిని వెంటనే నియమించాలి

**భద్రాచలం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :**




భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో అత్యంత ప్రధానమైన ఆస్థాన పురోహితుని పోస్టు ను వెంటనే భర్తీ చేయమని దేవాదాయ శాఖ కమిషనర్ కి గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బ్రాహ్మణ సేవ సంఘం రామ వజ్జల రవికుమార్ ద్వారా పంపిన దరఖాస్తు కాపీని భద్రాచలం ఎమ్మెల్యే పొడెం వీరయ్య కి ఇచ్చి ఈ విషయంలో జోక్యం చేస కొని ఆస్థాన పురోహితుని నియామకం జరిగేందుకు మీ వంతు సహకారం అందించమని కోరడం జరిగింది. ఎందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ విషయంలో తప్పక సహాయం అందిస్తామని తెలియజేశారు.

# ఏపీజీబీ బ్యాంక్ ఖాతాదారులకు అవగాహన సదస్సు

### – మేనేజర్ సీతారాములు

**బోనకల్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :**
మండలంలో రావినూతల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో రాయి నూతల గ్రామంలో బ్యాంకు ఖాతాదారులకు లావాదేవీల గురించి, బ్యాంకు మేనేజర్ బి సీతారామ రాములు ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ: ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన(436), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (20), అటల్ పింఛన్ యోజన, ప్రమాద బీమా ఇన్సూరెన్స్ గురించి, వ్యవసాయ లోన్స్, డ్వాక్రా మహిళల లోన్స్ చెల్లించుట గురించి తెలియజేశారు. డబ్బుల లావాదేవీల్లో ఆర్థిక నేరాలు జరగకుండా ఎలా ఉండాలో మ్యాజిక్షో పో ద్వారా తెలియజేయడం




జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపేందర్, గ్రామ దీపికలు కృష్ణకుమారి, శైలజ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం



**బోనకల్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :**
మండలంలో రావినూతల గ్రామంలో గొర్రెలు మరియు మేకలకు గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ ఉప సర్పంచ్ బోయినపల్లి కొండల్ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించడం జరిగినది. రావినూతల గ్రామంలో 2950 గొర్రెలకు 396 మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు, మరియు వెటర్నరీ లైఫ్ స్టాక్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్. శ్రీకాంత్ గోపాల్ మిత్రులు నాగులు మీరా, పశుమిత్ర త్రివేణి, పాల్గొన్నారు.

# సామాజిక సేవలో భాగస్వాములు కావాలి..

### – ఏడూళ్ల బయ్యారం సీఐ బూర రాజగోపాల్ – ఏజెన్సీలో 'ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్' సేవలు అభినందనీయం –వలస ఆదివాసీలకు దోమ తెరలు పంపిణీ



**కరకగూడెం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** సామాజిక సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలనిఏడూళ్ల బయ్యారం సీఐ బూర రాజగోపాల్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని రేగళ్ల వలస ఆదివాసీ గ్రామస్తులకు వారి గ్రామంలో 'ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా సమక్షంలో సీఐ చేతుల మీదుగా దోమ తెరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సమాజంలోని పేదలకు సాయం చేయడంలో ఎనలేని తృప్తి ఉంటుందని ఆ దిశగా ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయంమని కొనియాడారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు షేక్ సోందుపాషా మాట్లాడుతూ.. అభాగ్యులకు అండగా ఉండడమే తమ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యంమని సుమారు 150 దోమ తెరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో నిరుపేదలకు వారి అవసరాలు బట్టి మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై జీవన్ రాజ్, పోలీస్ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో బాధపడుతున్న మా అమ్మను కాపాడండి

## – దాతల సహాయం కోరుతున్న చిన్నారులు



**పినపాక, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం,ఇంటి స్థలం లేదు వుండటానికి ఇల్లు లేదు,బ్రతుకుజివుడా అంటూ పొరుగు ఇళ్ళల్లో తల దాచుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో క్యాన్సర్ అనే మహమ్మారి వచ్చి కుటుంబాన్ని అతల కుతలం చేస్తుంది.ఇద్దరి చిన్నారుల వేదన,అమ్మ కావాలి అనే బాధ పలువురి హృదయాలను కలచివేస్తుంది. దాతల సహాయం కోరుతున్న చిన్నారులు మా అమ్మ ను బ్రతికించమని వేడుకోలు. పినపాక మండల పరిధిలో గల పెంటన్నగూడెం గ్రామానికి చెందిన సల్లూరి జ్యోతి వయస్సు30 భర్త ప్రసాద్ వీరికి ఇద్దరు పిల్లలు పావని వయస్సు 12, శశి కుమార్ వయస్సు 10 వీరికి ఇంటిస్థలం లేదు,వుండటానికి ఇళ్ళు లేదు,పొరుగు ఇండ్లల్లో వుంటూ కూలి పనులకు వెళ్తూ పిల్లలను తిని తినక పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.ఆరు నెలల క్రితం బాగా నీరసంగా వుండటంతో హాస్పిటల్ కి వెళ్ళారు.డాక్టర్ పరీక్షలు చేసి రక్త శాతము తక్కువ వుంది.రక్తము వెంటనే వెక్కించాలని వెక్కించారు. అప్పటి నుండి హాస్పిటల్ కి వెళ్ళే ఆర్థిక స్తోమత లేక అప్పు పుట్టక కుటుంబ పోషణ కోసం ఆ పరిస్థితిలో కూడా వెళ్ళేది. 30 రోజుల క్రితం కడుపులో నొప్పి తీవ్రంగా రావడంతో మణుగూరు హాస్పిటల్ కి వెళ్ళారు.అక్కడి డాక్టర్ ఖమ్మం పంపించారు. ఖమ్మం హాస్పిటల్ లో అన్ని పరీక్షలకు డబ్బులు లేక బంధువులను బ్రతిమలాడి 50 వేల అప్పుగా తీసుకొని అన్ని పరీక్షలు చేయించి, ఐ సి యూ లో వారం రోజుల పాటు చికిత్సనందించారు. అక్కడి నుండి హైదరాబాద్ హాస్పిటల్ కి



వెళ్ళాలని చూసించారు.ఊరిలో కొందరి దగ్గర బ్రతిమలాడి 2 లక్షలు అప్పు చేసి హైదరాబాద్ హాస్పిటల్ కి తీసుకువెళ్ళారు.అక్కడ అన్ని పరీక్షలు చేసి గర్భాశయ క్యాన్సర్ నాల్గవ దశలో వుందని చెప్పారు.ఆపరేషన్ చేయాలంటే 6-12 లక్షల వరకు ఖర్చువుంతుందని తెలపతంటో భర్త ప్రసాద్ వద్ద డబ్బులు లేక ఇంటికి తీసుకువచ్చారు. చికిత్స కు డబ్బులు లేక రోజు వాడటానికి మందులు లేక దీనహావస్థలో ఉన్న కుటుంబం దినసరి కూలికి వెళ్తే పొట్ట పోసుకునే జ్యోతి కుటుంబానికి ఈ మాయదారి రోగం దాపురించి కుటుంబాన్నీ కల్లోలం పెడుతుంది. ఎవరైనా దాతలు ఆర్థిక సాయం చేసి మా అమ్మ ప్రాణాలు కాపాడాలని ఇద్దరు చిన్నారులు చేతులెత్తి మొక్కుతున్నారు. ఫోన్ పే నెంబర్ 8096327423.

# విద్యార్థుల్లో దాగివున్న వ్యక్తిగత నైపుణ్యాన్ని వెలికి తీయడానికి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయి

## – కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల చైర్ పర్సన్ హృదయ మీనాన్



**ఖమ్మం, ఫిబ్రవరి 28 (మనం బ్యూరో) :** మారుతున్న కాలానికనుగుణంగా విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల చైర్ పర్సన్ హృదయ్ మీనాన్ అన్నారు. మంగళవారం కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో జరిగిన సైన్స్ ఫేర్ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యతిధిగా హజరైన స్కూల్ చైర్ పర్సన్ హృదయ మీనాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... మారుతున్న కాలానికనుగుణంగా విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలన్నారు. సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థుల్లో దాగివున్న వ్యక్తిగత నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఈ ప్రదర్శనలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థి దశనుంచే చదవుతో పాటు వైజ్ఞానికపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఉత్తమ శాస్త్రవేత్తలుగా తయారు చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వాటిని జిల్లా స్థాయికి తీసుకు వెళ్తామన్నారు. విద్యార్థులు తయారుచేసిన పరికరాలపై గురించి స్టూడెంట్స్ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ డి. ఎస్. రాజు, శేషగిరిరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సాజిద్, మేరీమేడమ్, మరియు విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మేడిదపల్లి గ్రామంలో పౌర హక్కులపై అవగాహన సదస్సు




**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** భారత రాజ్యాంగం ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేకమైన హక్కులు కల్పించిందని ఎంపీపీ బోడా మంగీలాల్ అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని సివిల్ రైట్స్ డేను ప్రతి నెలా నిర్వహన లో భాగంగా మేడిదపల్లి గ్రామంలో ఎస్సీ ఎస్టీల పౌర హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంగీలాల్ మాట్లాడుతూ..అంటరానితనాన్ని నిర్మూలించి, ఎస్సి, ఎస్టిలపై అత్యాచారాలను నిరోధించాలని, గ్రామ ప్రజల్లో మార్పు రావాలని, దేవస్థానం అందరిదీ అనే పాజిటివ్ మెసేజ్ ఆలయాల వద్ద కనిపించాలన్నారు. కులం పేరుతో ఆలయాల్లోకి రానివ్వకుండా ఎవరినైనా అడ్డుకుంటే అధికారికంగా చర్యలు తప్పవని, ప్రతి దేవాలయంలోనూ ఎస్సీ, ఎస్టీలను సభ్యులుగా నియమించాలని ఆయన అన్నారు అంటరానితనం, కులవివక్షతో పాటు హక్కులను గూర్చి వివరించారు. సమాజంలో దళితులపై జరిగే దాడులపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అణచివేతకు గురవుతున్న వర్గాల వారి అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి వారి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మెడీదపల్లి గ్రామపంచాయతీలో రామాలయ దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ డీ. పుల్లయ్య,ఎంపీడీవో జయరాం నాయక్, గ్రామపంచాయతీ సర్పంచ్ బండ్ల విజయ సురేష్, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పిటిసి సుభద్రాదేవి వాసుబాబు



**పినపాక, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పినపాక జడ్పిటిసి సుభద్ర దేవి వాసు బాబు అన్నారు. మంగళవారం టీ కొత్తగూడెం గ్రామపంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం పై గ్రామంలో అవగాహన కల్పించినట్లు తెలియజేశారు . 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు . అవసరం ఉన్నవారికి ఈ పరీక్షలు అనంతరం కళ్ళజోళ్ళు ఉచితంగా అందిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో. సర్పంచ్ఇనుకుర్తి నాగలక్ష్మి, టీ కొత్తగూడెం బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తొండపు నరేష్ రెడ్డి ,పాడి ఈశ్వర్ రెడ్డి,ఇనుకుర్తి సాంబశివరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, గ్రామపంచాయతీ సెక్రెటరీ అనూష,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మధు విద్యాలయంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**వైరా టౌన్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** స్థానిక మధు విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం. సత్యనారాయణ హాజరైనారు. వారు సైన్స్ ప్రాముఖ్యతను శాస్రవేత్తల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించటం జరిగినది. తదుపరి చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ సైన్స్ అభివృద్ధి దాని ప్రాధాన్యత సివి రామన్ సేవలను శాస్త్రీయ అవగాహన గురించి వివరించడం జరిగినది.ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన సైన్స్ నమూనాలను ఆవిష్కరించటం, వీక్షించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మల్లెంపాటి వీరభద్రం, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాంబాబు, కస్పాండెంట్ రంజిత్, మల్లెంపాటి ప్రసాద్. సైన్స్ ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేసిన తహశీల్దార్ శ్రీలత



**తల్లాడ, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** తల్లాడ మండల ంలోని అన్నారు గూడెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా 15వ వార్షికోత్సవం సందర్భంగా తల్లాడ తహశీల్దార్ గంటా శ్రీలత హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమతతో కలిసి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. తహశీల్దార్ ను సర్పంచ్ మమత శాలువాలతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణ్ రావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మారెళ్ల వెంకటయ్య, మహిళలు పాల్గొన్నారు.

## కుర్నవల్లిలో ఉచిత హోమియో శిబిరం విజయవంతం



**తల్లాడ, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** మండల పరిధి కుర్నవల్లిలో మంగళ వారం ఏర్పాటుచేసిన ఉచిత హోమియోపతి వైద్య శిబిరం విజయవంతమైంది స్థానిక సర్పంచ్ ఆయిలూరి లక్ష్మి సొసైటీ చైర్మన్ ఆయిలూరి ప్రదీప్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా హోమియోపతి వైద్యులు డాక్టర్ నీలిమ, శ్రీనివాస్ నాయక్ ,దీపిక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక సమస్యలైన కాళ్ల నొప్పులు ,గ్యాస్, చర్మ వ్యాధులు, బిపి, షుగర్ వంటి వ్యాధులు ఉన్నవారిని పరిశీలించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు 150 మంది రోగులను పరిశీలించినట్లు డాక్టర్ నీలిమ తెలిపారు, గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ,కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతురాజు వెంకటయ్య ప్రధానోపాధ్యాయుడు సేలం శ్రీనివాస్ రెడ్డి ఆయిలూరి శివారెడ్డి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

# కొమరారం,బోడు కేంద్రాలుగా మండలాలు ఏర్పాటు చేయాలి ఇల్లందును రెవిన్యూ డివిజన్ గా గుర్తించాలి

**– సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు**



**ఇల్లందు, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు పాల్గొని మాట్లాడుతూ కొమరారం బోడు కేంద్రాలుగా మండలాలను ఏర్పాటు చేయాలని ఇల్లందును రెవిన్యూ డివిజన్ గా గుర్తించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్. న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలో కొమరారం బోడు ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలని, నూటికి నూరు శాతం షెడ్యూల్ ఏరియాలో ఉన్నాయని, 80 శాతం మంది ప్రజలు ఆదివాసీగిరిజనలేనని ,ఆర్థికంగారాజకీయంగాసామాజికంగావెనుకబడినటువంటి ప్రాంతాలని వీటిని ప్రభుత్వం మండలాలుగా గుర్తించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అర్హతలు లేకున్నా రాష్ట్రంలో కొన్నిటిని మండలాలుగా గుర్తించారని కానీ అన్ని అర్హతలున్న కొమరారం,బోడు లను మండలాలుగా గుర్తించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రస్తుత మండల కేంద్రాలకు ఈ ప్రాంతాలు సుమారుగా 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని, ఇక్కడికి రావడానికి ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని బోడు కొమరారం లను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేయాలని దానితోపాటు ఇల్లందును రెవిన్యూ డివిజన్ గా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నూతన మండలాల సాధనకై అన్ని వర్గాల ప్రజలను,అఖిల పక్షాలను కలుపుకుని మార్చి 4వ తారీఖు న మర్రిగూడ నుండి పాదయాత్ర చేపడుతున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ పాదయాత్ర ప్రారంభోత్స వానికి జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య హాజరవుతారని తెలిపారు. ఈ పాదయాత్రలో భాగంగా మార్చి 07 న కొమరారం లో జరిగే బహిరంగసభ కు టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, సి ఎల్ పి నేత మల్లు భట్టి విక్రమార్క తో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొంటారని తెలిపారు.అలాగే బోడు లో మార్చి 6నబహిరంగసభనిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ పాదయాత్రలో భాగంగా పోలారం,పోచారం, మాణిక్యరం,క్యాంప్ రోమ్పేడు, రామచంద్రుని పేట, సంపత్ నగర్ గ్రామాలలో జరుగు మినీ సభలను నిర్వహి స్థామని కావున ప్రజలంత పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు,మండల కార్యదర్శి పొడుగు ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి,కొమరారం మండల సాధన కమిటీ కన్వీనర్ వి.మోతీలాల్, బోడు మండల సాధన కమిటీ కన్వీనర్ ఎట్టి నర్సింహా రావు,సర్పంచులు శ్రీను, సంతు, ఎంపీటీసీ పాపమ్మ, నాయకులు మూడు మాలు, జోగ కృష్ణ,లక్ష్మ, హజ్య, రవి, బహుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాలు అందక ఎండుతున్న మొక్కజొన్న

**– దిక్కు తోచని స్థితిలో రైతులు – నిరంతరాయంగా సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలి**
**– అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు ఖాసీం డిమాండ్**




**కొణిజర్ల, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** సాగర్ జలాలు అందక కొణిజర్ల మండలం లోని మొక్కజొన్న, పైరులు ఎండుతుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో సాగర్ జలాలు కోసం ఎదురు చూస్తున్నారు, వార బందులను రద్దుచేసి నిరంతరాయంగా సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు ఖాసీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగర్ ఆయకట్టు కిందఎండిపోతున్న వారబందీ కారణంగా సాగునీరు లేక ఎండిపోతున్న మొక్కజొన్న పంటను మంగళవారం రైతులతో కలిసి ఎన్టీఆర్ నగర్ లో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ఎండలు తీవ్రమవుతుండటంతో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. సాగర్ ఆయకట్ట పరిధిలో ఎన్ఎస్పీ అధికారులు అమలు చేస్తున్న వార బందీ పద్ధతిని రద్దుచేసి నిరంతరాయంగా సాగునీటిని సరఫరా పంటలను రక్షించాలన్నారు. సాగర్ డ్యామ్ లో పుష్కలంగా నీరున్న రైతులకు సాగునీరు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. మొక్కజొన్న చేతికి వచ్చే దశలో ఉందని సకాలంలో నీళ్లు పెట్టకపోతే రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. వరి, మిర్చి పంటల కూడా ఎండిపోతున్నాయని ఆరోపించారు. పీవైఎల్ మండల అధ్యక్షుడు చల్లా ఉపేందర్, సంపంగి ఉపేందర్, ఉప్పతల అయోధ్య, రాపోలు నాగేష్ తదితరులు ఉన్నారు.

# నూతన సువర్ణ ద్వాదశ దివ్య వాహన ప్రతిష్ట మహోత్సవం



**భద్రాచలం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం భద్రాచలం వారికీ ప్రవాస భారతీయ వాసవి సంఘం ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ యూఎస్ఏ వారు 12 నూతన గోల్ ప్లేటెడ్ వాహనాలను నేడు స్వామి వారికీ సమర్పించుచున్నారు. దాదాపు 300 సంవత్సరాల క్రితం భక్తరామదాసు శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికీ వాహనాలు సమర్పించారు. ఈ వాహనాలు పురాతనం కావుటవలన వాటికి బదులుగా నేడు దాదాపు 75 లక్షల పూర్తి ప్రాజెక్ ఖర్చుతో ఎన్ ఆర్ ఐ వాసవి అసోసియేషన్ యూఎస్ఏ వారు స్వామి వారికీ నూతన వాహనాలు సమర్పించుచున్నారు.ఈ ప్రతిష్ట మహోత్సవం ది. 02.03.23 గురువారం అంకురార్పణము, ది. 03.03.23 శుక్రవారం. ఉ7.29 ని లకు సువర్ణ ద్వాదశ వాహనం ప్రతిష్ట, సా 4.ని ల నుండి బంగారు వాహనము పై స్వామి వారి తిరువీధి సేవ, ది 04.03.23 శనివారం సా 6.30 ని లకు సార్వభౌమ వాహన సేవ నిర్వహించబడును.ఈ కార్యక్రమం ఆహ్వాన పత్రిక నేడు జీయర్ మఠంలో విడుదల చేయుట మరియు కొత్త వాహనాలను భద్రాచలం బ్రిడ్జి నుండి అంబేత్కర్ సెంటర్ నుండి దేవాలయం కు మేళ తాళాల తో ఊరేగింపు తో శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం వారికి సమర్పించుచున్నారు.ఈ కార్యక్రమంకు ఇంద్ర కరుణాకర్ రెడ్డి దేవదాయ శాఖ మంత్రి, శ్రీ అనిల్ కుమార్ దేవదాయ కమీషనర్, శివాజీ , దేవస్థానం రమాదేవి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వార్ల పూర్తి సహకారంతో నిర్వహించబడుతున్నదని, తెలుపుతు భక్తులు ,గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తరించాలని ఆహ్వాన కమిటీ కోరినారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు, పాకాల దుర్గ ప్రసాద్, రామారావు, చెరుగుళ్ల శ్రీనివాస్, వెంకటాచార్యులు, కృష్ణయ్య, సూర్యనారాయణ, అల్లం నాగేశ్వర రావు, మురళీకృష్ణమాచార్యులు రాము అయ్యగారు, రామస్వరూప్యగారు, గోపిఅయ్య, ఏ ఈ ఓ శ్రవణ్ కుమార్, మురళీఅయ్యగారు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ రాష్ట్రస్థాయి కరాటే పోటీలో సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థులు..



**కరకగూడెం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** కరకగూడెం మండల పరిధిలోని బట్టుపల్లి గ్రామపంచాయతీలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు 5వ రాష్ట్రస్థాయి కరాట పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. కరాటే టోర్నమెంట్లో గోల్ మెడల్ సిల్వర్ మెడల్ కాపర్ మెడల్ సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారని పాఠశాల ఎస్ఓ శ్రీదేవి ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు మెడల్స్ రావడానికి కృషిచేసిన కరాటే మాస్టర్ లావణ్య, విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని ఆమె ఆకాంక్షించారు మరిన్ని పోటీలలో పాల్గొని పాఠశాలకు మరింత మంచి పేరు తీసుకురావాలని మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈ టి, కరాటే మాస్టర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లూర్ధు మాత హైస్కూల్లో ఘనంగా నేషనల్ సైన్స్ డే..

**– ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సండ్ర....**




**తల్లాడ, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** తల్లాడ మండలం లూర్ధు మాత హై స్కూల్ లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఆ పాఠశాలకు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై సర్. సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడాతూ సమాజంలో మూఢనమ్మకాలను విడనాడి ప్రజలను విజ్ఞానవంతులను చేయడమే నేషనల్ సైన్స్ డే యొక్క ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఎంఈఓ దామోదర్ ప్రసాద్ సొసైటీ చైర్మన్ వీర మోహన్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ సిస్టర్ జస్సింత మేరి,మండల నాయకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## పిండిప్రోలు జూనియర్ కళాశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** మండల పరిధిలోని పిండిపూలు ప్రభుత్వ జూనియర్ కళాశా లలో మంగళవారం నాడు సైన్స్ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించినారు సైన్స్ పితామహుడు సివి రామన్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చక్కగా విద్యనభ్యసించి జీవితములో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ బి రామయ్య అధ్యాపకులు ఎం శ్రీనివాసరావు మురళీకృష్ణ డి మానస తదితరులు పాల్గొన్నారు

## కేటీపీయస్ కాలనీస్‌లో కుక్కల,పందుల నివారణకు చర్యలు తీసుకోవాలి



**పాల్వంచ టౌన్ :**తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-142) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి రామారావు ఆధ్వర్యంలో మంగళవారం పాల్వంచ మునిసిపల్ కమీషనర్ చింత శ్రీకాంత్ గారిని కలిసి కేటీపీయస్,బి,ఐఎం,ఏ కాలనీలలో వందల సంఖ్యలో కుక్కలు మరియు పందులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ కాలనీలో వాసుల మీద దాడి చేస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నాయని అలాగె చిన్న పిల్లలు సాయంత్రం వేళలలో కనీసం అరుబయటకి వచ్చి ఆటలు ఆడుకోవాలన్న కుక్కలు దాడి చేస్తాయేమో అన్న భయంతో బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు,ఇటీవల కొన్ని సంఘటనలు కూడా జరిగినవి కావున వాటిని వేరే ప్రాంతలకు తరలించాలని మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు.సభ్యులకు ఉపయోగపడే విధంగా వాకింగ్ ట్రాక్స్ ఎర్పాటు చేసేవిధంగా చొరవ చూపాలని కోరారు.కమిషనర్ కూడా స్పందించి వారం రోజులలో ఏజెన్సీకి చెప్పి పందుల,కుక్కల బెడద లేకుండా నివారిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంపటి వెంకటేశ్వర్లు,యరగడ్డ ప్రసాద్,టి గోపయ్య, పి శ్రీను పాల్గొన్నారు.

# డాక్టర్ ప్రీతి ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో సమగ్రమైన విచారణ జరపాలి

## డి.వై.యఫ్.ఐ, ఐద్వా మహిళ సంఘం ఆధ్వర్యంలో ర్యాగింగ్ భూతం దిష్టిబొమ్మ దహనం

**ఖమ్మం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** డాక్టర్ ప్రీతి ఆత్మహత్య మృతిపై సిట్టింగ్ జడ్జితో సమగ్రమైన విచారణ జరపాలని,ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి, కౌన్సిలింగ్ కేంద్రాలను, టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేయాలని ఐద్వా,డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శులు మాచర్ల.భారతి, షేక్.బసిరుద్దీన్ లు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. డాక్టర్ ప్రీతి మృతికి సంతాపాన్ని తెలుపుతూ కుటుంబాన్ని ఆదుకోవాలని తదితర డిమాండ్స్ తో స్థానిక యన్. యస్. పి క్యాంప్ రోడ్ లో డి.వై.యఫ్.ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ర్యాగింగ్ భూతం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. అనంతరం డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల. ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ డాక్టర్ ప్రీతి మృతి చందడం చాలా బాధాకరమని, వారి కుటుంబాన్ని ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు తెలిపారు. సైఫ్, సీనీయర్ల ర్యాగింగ్ కి తట్టుకోలేకనే ప్రీతి ఆత్మహత్య చేసుకుందని, కళాశాల యాజమాన్యానికి చెప్పిన పట్టించుకోకపోవడం దారుణమని వారు అన్నారు. విద్యాలయాలలో ర్యాగింగ్ నిరోధక చట్టం ఉన్న పకడ్బందీగా అమలు చేయడం లేదని, అమలు చేసి కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులో ఉంచాలని,ఆత్మహత్యకి కారణమైన వాటిని కఠినంగా శిక్షించాలని,




సిట్టింగ్ జడ్జ్ తో విచారణ జరిపించాలని, ప్రీతి కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవిటి. సరళ, జిల్లా అధ్యక్షురాలు బండి.పద్మ,డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల. రమేష్,జిల్లా నాయకులు శీలం.వీరబాబు, కురపాటి. శ్రీను, కొంగర.నవీన్, రావులపాటి.నాగరాజు, గోవర్ధన్, ఐద్వా జిల్లా నాయకులు మెరుగు. రమణ, ఎర్రబోయిన. భారతమ్మ, నైమునిషా.బేగం, నాగసులోచన, అజిత, నాగమణి, అమరావతి, అరుణ, రమాదేవి, బీబీ,పావణి, కుమారి,ఫనింద్ర కుమారి తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యంతోనే హక్కులు సాధించగలం

## మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్ మాదిగ

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 28(మనం న్యూస్) :** ఖమ్మం నగరంలో ఎస్.ఆర్.కన్వెన్షన్ హాల్ లో మాదిగ హక్కుల దండోరా 3వ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్ మాదిగ పాల్గొని మాట్లాడారు . మాదిగల చైతన్యం తోటే హక్కులు సాధ్యమైతదని ఆయన అన్నారు. గత 30 సంవత్సరాలుగా మాదిగ దాని అనుబంధ కులాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి మొదలుకుంటే ఈరోజు నడుస్తున్న తెలంగాణ ప్రభుత్వం వరకు నిరంతర పోరాటం కొనసాగుతూనే ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలన ఇంకా మనల్ని అణచివేస్తూనే ఉన్నాయని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో కూడా భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు మనకి అందని ద్రాక్ష గానే మిగిలాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లని తూట్లు పొడుస్తున్నాయని, ప్రభుత్వాలకి చిత్తశుద్ధి ఉంటే మెజారిటీగా ఉన్న మాదిగల ఆకాంక్షైన ఏబిసిడి వర్గీకరణ చేసేవారని అన్నారు. మాదిగ జాతిలో చదువుకున్నటువంటి యువకుల్ని సైనికులుగా తయారుచేసి హక్కుల సాధన వైపుగా తమ జాతిని యుద్ధానికి సిద్ధం చేస్తూ ఈ నెల 27 28న ఖమ్మంలో దండోరా మహాసభలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సభ ద్వారా విద్యా



ఉద్యోగ రాజకీయ రంగాల వైపు మాదిగ జాతిని మళ్లిస్తూ నూతన రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి క్యాదాసి భాస్కర్ మాదిగ , రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ , వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ , చిలుక రాజనర్స్ మాదిగ , ఉపాధ్యక్షులు కూరం లింగయ్య మాదిగ , ములుగు కృష్ణ , ప్రధాన కార్యదర్శులు ఇల్లందు సుధాకర్ , కాలేశ్వరపు సాల్మాన్ , కార్యదర్శులు మేళ్లచెరువు కృష్ణబాబు , రెడపంగి సైదులు , సహాయ కార్యదర్శిలు , అరికెల రాజయ్య మాదిగ , రావూరి విజయభాస్కర్ మాదిగ , వడ్డపల్లి శ్రీనివాస్ మాదిగ , పందుల గోపాల్ మాదిగ , రాష్ట్ర యువసేన కన్వీనర్ గొల్లపల్లి నరేష్ కుమార్ మాదిగ లు పాల్గొన్నారు .

# ఇంటింటికి టీడీపీ కార్యక్రమ కిట్ల పంపిణీ

**ఖమ్మం, ఫిబ్రవరి 28(మనం న్యూస్) :** టిడిపి ఖమ్మం పట్టణ కన్వీనర్ వడ్డెం విజయ్, అధ్యక్షతన ఇంటింటికి టీడీపీ కీట్ల పంపిణీ కార్యక్రమం ఖమ్మం నగరం త్రీటౌన్ ఏరియా ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశంపార్టీ కార్యక్రమం విజయవంతం చేయాలని, ఖమ్మంలో అన్ని డివిజన్ ల మాజి అధ్యక్ష కార్యదర్శులు పూర్తిస్థాయిలో బాధ్యతలు తీసుకోని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశంపార్టీ అధికారంలో జరిగిన అభివృద్ధి వివరిస్తూ వారిచేత సభ్యుత్వ నమోదు చేయించాలని కోరారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారికి తెలుగుదేశంపార్టీ అండగా ఉంటామని తెలపాలన్నారు. పార్టీ పూర్వ వైభవం తేవడానికి మీ పాత్ర కీలకమైనదని, కష్టపడి పని చేసే వారికి మంచి భవిషత్తు ఉంటుందని అన్నారు. అనంతరం నగరంలోని 27 డివిజన్ లో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కిట్ల కార్యక్రమం ప్రారంభించి కొంత మందికి సభ్యుత్వ నమోదు చేయించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా సీతయ్య, మేకల సత్యవతి, ప్యారిస్ వెంకన్న, గుండపిన్ని నాగేశ్వరావు, తలపనేని జయరాం, కందిబండ నరసింహారావు, నాగండ్ల మురళి, తాళ్లూరి శ్రీనివాస్, బాతరాజు కనకయ్య, యర్నం జేమ్స్, కామ అనిత, గుడిపూడి నాగేశ్వరావు, ఉన్నం శ్రీనివాస్, వాడపల్లి బిక్షపతి, చెన్నయ్య, ఎస్ కే జానీ, భద్రంగౌడ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# 'నేషనల్ సైన్స్ డే వేడుకలు

**ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28(మనం న్యూస్) :** ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చంద్రశేఖర్ వెంకటరామన్ రామన్ ఎఫెక్టు కనుక్కున్న సందర్భంగా నేషనల్ సైన్స్ డే కార్యక్రమం నిర్వహించారు . ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సుచననిచ్చారు. భౌతికశాస్త్రం అధ్యాపకులు డా. ప్రవీణ్ మాట్లాడుతూ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ గురించి వివరించారు. వృక్షశాస్త్రఅధ్యాపకులు కృష్ణవేణి మాట్లాడుతూ ఆర్టికల్ 51 ఏ హెచ్ గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు .ఈ కార్యక్రమంలో ఐక్యూఎ సి కోఆర్డినేటర్ రాకేష్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, రామకుమార్ స్వామి , నరసింహ రావు , పద్మరాణి , మార్జియాన , వెంకన్న, కవిత తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక శాస్త్ర విశ్రాంత అధ్యాపకునికి సన్మానం

**ఖమ్మం, ఫిబ్రవరి 28(మనం న్యూస్) :** నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఎస్ ఆర్ అండ్ బిజీ యన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో 30 స ం వ త్ స రా లు గా అధ్యాపకుడిగా మరియు విభాగపు అధిపతిగా సేవలందించిన ఆనాటి గురువు



అయిన డాక్టర్ మారంరాజు జగన్మోహన్రావు గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ జకీరుల్లా అధ్యక్షతన మరియు భౌతిక శాస్త్ర విభాగ అధిపతియన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ కళాశాల ఖమ్మం లో స్థాపించిన నాటి నుంచి దినదినాభివృద్ధి చెందుతున్నదని మరియు నాటి మధుర జ్ఞాపకాలను విద్యార్థులతో పాలుపంచు కున్నారు. ఈ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ సీతారాం, వైస్ ప్రిన్సిపాల్ బి వెంకటేశ్వర్ రెడ్డి, కళాశాల పూర్వ అధ్యాపకులు రాంబాబు, అధ్యాపకులు డాక్టర్ రవికుమార్, జీవన్ కుమార్, రవీందర్ రెడ్డి, లక్ష్మి గంగాధర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినోత్సవాన్ని జయప్రదం చేయండి

## ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు మోకాళ్ళ సుగుణ

**ఇల్లందు ఫిబ్రవరి 28 (మనం ప్రతినిధి):** ఇల్లందు మండలం కొల్లాపురం గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కమిటీ ప్రచురించిన గోడ పత్రిక ను పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి మోకాళ్ళ



సుగుణ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మోకాళ్ళ సుగుణ మాట్లాడుతూ.మార్చి 8 ప్రపంచవ్యాప్తంగా శ్రామిక మహిళ పోరాట దినోత్సవం జరుపుకుంటున్నారని మహిళలపై భారత దేశంలో,తెలంగాణ రాష్ట్రంలో లైంగిక దాడులు,పరువు హత్యలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయడంలో విఫలం అయినాయని ప్రగశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి మోకాళ్ళ సుగుణ ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్విద్యార్థి ప్రీతి ఆత్మహత్యకు పాలకులు, అధికారుల వైఫల్యమే కారణమని ఆరోపించారు.అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినోత్సవానికి సంబంధించి ప్రపంచంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందుకు పోతున్నారని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక ఆర్ఎస్ఎస్, జనసంగ్,హిందుత్వ మతోన్మాద శక్తులు మహిళలపై ఫాసిస్టు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం కాదని అంతర్జాతీయ శ్రామిక మహిళల పోరాట దినోత్సవంగా జరపాలని ప్రగశీల మహిళా సంఘం జాతీయ కమిటీ పిలుపునిచ్చిందని ఆమె అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినోత్సవం 2023 సందర్భంగా మహిళలపై హిందుత్వ పాసిస్ట్ దాడులకు వ్యతిరేకంగా స్త్రీ,పురుష సమానత్వం కోసం పోరాటాలకు సిద్ధంకావాలని మహిళలకు పిలుపునిస్తున్నట్లు ఆమె చెప్పారు. ₹ఈ సందర్భంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో మార్చి 5న సదస్సు నిర్వహిస్తున్నట్లు దీనికి పి ఓ డబ్ల్యు జాతీయ కన్వినర్ వి.సంధ్య హాజరు కానున్నట్లు ఆమె వివరించారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో సదస్సులు సమావేశాలు ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లుగా మోకాళ్ళ సుగుణ తెలిపారు.ఈ కార్యక్రమంలో. విజయ, సుగుణ, సమ్మక్క, కృష్ణవేణి, కళ్యాణి, అమల, సరోజిని,శ్రావణి,కుమారి,లక్ష్మికాంత,శిరోమని తదితరులు పాల్గొన్నారు.

# చందన డెవలపర్స్ వెంచర్ భూమి మాదే

## మీడియా సమావేశంలో బాధితులు



**ఖమ్మం, ఫిబ్రవరి 28(మనం న్యూస్) :** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి రెవెన్యూ పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కుంజా లక్ష్మి ఉసిరికాయలపల్లి రెవెన్యూ పరిధిలో చందన డెవలపర్స్ వెంచర్ భూమి 12 ఎకరాలు తమదేనంటూ ఆధారాలతో మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. బాధితులు తెలిపి వివరాలు ప్రకారం......మాకు వారసత్వంగా ఉసిరికాయలపల్లి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 548/65 నందు 12 ఎకరాల భూమి ఉన్నది. అట్టి భూమిని నాన్ ట్రైబల్ అయిన బండి బాల గౌడ్ అను అతను ఆక్రమించి ట్రైబల్ అయినా బానోతు జయరాంకి విక్రయించినారు. ఆ భూమిలో ప్రస్తుతం చందనా డెవలపర్స్ పేరుతో భూమిని చదును చేసి ప్లాట్లుగా మార్చి విక్రయాలు జరిపేందుకు వెంచర్ వేసినారు. అట్టి భూమి మాకు మా మామ అయినా కుంజా లింగయ్య తండ్రి బుచ్చయ్య అను వారి పేరుతో సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 548/65 లో 12 ఎకరాల భూమి 1962–63 నుండి పట్టా టు పట్టా రెవిన్యూ రికార్డులో నమోదయి అప్పటినుండి మా అనుభవ సాగులోనే పొంది ఉన్న భూమిని 1975–76 సంవత్సరంలో బండి బాల గౌడ్ అను అతను మా ఇంటి పేరుతో ఉన్న కుంజ లక్ష్మి అనువారితో వివాహేతర సంబంధం పెట్టుకొని ఆమె పేరుతో రెవెన్యూ రికార్డుల్లో అనుభవదారి కాలంలో ఇట్టి 12 ఎకరాల భూమిని ఆమె పేరు పసుపు కుంకుమ కింద వచ్చినట్లుగా నమోదు చేయించాడు. అట్టి విషయంపై మా మామ కుంజ లింగయ్య 1983 వ సంవత్సరంలో ఐటీడీఏ పీవో గారికి దరఖాస్తు చేసుకున్నారు. అట్టి విషయమై 22–9–1983న ఐటీడీఏ పీవో పాల్వంచ అట్టి భూమికి కుంజా లక్ష్మి కి ఎటువంటి సంబంధం లేదని ఆర్డర్ నెంబర్ 154/78/1978 ద్వారా జారీ చేశారు. ఆ ఆర్డర్ వచ్చిన తర్వాత మా మామ అనారోగ్యంతో మరణించినారు. తదుపరి రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేయకుండా బండి బాల గౌడ్ అను వారు వారి కుటుంబ సభ్యుల పేర్లు పేరు నమోదు అవుతూ వస్తున్నది. ఉసిరికాయలపల్లి రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 548 లో సుమారు 3000 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్నది. ఇదే అదునుగా చేసుకొని భూమి మీద లేకున్నప్పటికీ రికార్డుల్లో నమోదు చేసుకొని రికార్డు ఆధారం చేసుకుని సింగరేణి భూ నిర్వాసితుల లలో కూడా ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం ఇదే బాలగౌడ్, మరియు అతని కుటుంబ సభ్యుల పేరుతో నష్ట పరిహారం కూడా తీసుకున్నాడు. సింగరేణి మండలం ఏజెన్సీ మండలం ఏజెన్సీ పరిధిలో 1/70 చట్టం అమల్లో ఉంటుంది. బాల గౌడ్ అను వారు వారి కుటుంబ సభ్యులు 1970 సంవత్సరం కంటే ముందు ఉసిరియాలపల్లి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 548 లో ఎక్కడ వారి పేర్లు నమోదు కాలేదు. మరియు అతనికి భూమి కూడా లేదు. తదుపరి కేవలం రికార్డులు ఆధారం చేసుకుని బానోతు జయరాం అను వారికి ఇట్టి 12 ఎకరాల భూమిని నా సొంత భూమి అని నమ్మించి విక్రయించాడు. బాల గౌడ్ కానీ జయరాంకు కానీ ఎటువంటి మాన్యువల్ పాస్ పుస్తకము 2019 వరకు లేదు. కానీ 2019–20 సంవత్సరంలో సింగరేణి మండలం లో పనిచేసిన విఆర్ఓ వెంకన్న మరియు ఆర్ఐ భానోతు సక్రు మరియు తాసిల్దార్ దోడ్డా పుల్లయ్య అను వార్లు బానోతు జయరామ అనే అతనికి తెలంగాణ రైతు పాస్ పుస్తకం ఇచ్చియున్నారు. అట్టి పాస్ పుస్తకం ఆధారం చేసుకుని జయరామ్ అనే అతను చందన డెవలపర్స్ పేరుతో 12 ఎకరాల భూమిలో చందన డెవలపర్స్ పేరుతో వెంచర్ను ప్రారంభించాడు. వీరు పట్టేధారైనా కుంజా బుచ్చయ్య, లింగయ్య, లక్ష్మీకాంతయ్య అనువార్లు చనిపోయారు అని తెలుసుకొని ఈ భూమికి సంబంధించి ఇక ఎవరు లేరు అని తమ అంగ, ఆర్థిక బలంతో గిరిజన మహిళ అయినా నన్ను భూమి పై హక్కు కలిగినప్పటికీ అధికారులను పెట్టుకొని నన్ను, నా కొడుకును ఇబ్బందులు గురిచేస్తున్నారని బాధితులు ఆరోపించారు. నా భూమిని నాకు ఇప్పించి నాకు న్యాయం చేయాలని, భూమి లేకున్నా రికార్డును చూపించి ప్రభుత్వపరంగా సింగరేణిలో నష్టపరిహారాన్ని పొంది మరలా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి భూమిని అమ్మిన బండి బాల గౌడ్, మరియు వారి వారసుల పైన తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తమ సమస్యను గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్లామని వారు తెలిపారు.



# పాల్వంచ జయమ్మ కాలనీలో హాత్ సే హాత్ అభియాన్ జోడోయాత్ర

**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 28(మనం న్యూస్):** పాల్వంచ జయమ్మ కాలనీలో హాత్ సే హాత్ అభియాన్ జోడోయాత్ర ను నిర్వహించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ: ఎడవల్లి కృష్ణ.ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధి చేపట్టిన భారత్ జోడోయాత్రకు కొనసాగింపుగా ఈ ఇంటింటికీ హాత్ సే హాత్ అభియాన్ యాత్రను నిర్వహిస్తున్నారమని తెలిపయూ.రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చాక ప్రజలకు చేసే కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు గడప గడపకు ఇచ్చుకుంటూ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి≈ నాయకత్వం బలపరుస్తూ హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలు తెలుసుకుంటున్నమన్నారు,అదే విధంగా మున్సిపాలిటీ లో బి ఆర్ యస్ ప్రభుత్వం వచ్చాక అస్తవ్యస్తంగ ఉండి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మునిసిపాలిటీ లో అభివృద్ధి ఏ విధంగా ఉంటుంది అనేది చేసి చూపిన ఘనత కాంగ్రెస్ కి దక్కింది వార్డుల్లో అనేక మందికి పెన్షన్లు లేక,రేషన్ కార్డులు లేక ,ఇల్లు లేక,చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న బి ఆర్ యస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు,ఇల్లు లేని వారికి 5 లక్షలు పెట్టీ ఇల్లు కట్టే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరంకుశ పాలనను ఎండగట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టండి,రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమములో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, ఓ బి సి పట్టణ అధ్యక్షుడు చారీ, రాము నాయక్,చంద్రగిరి,కొండం వెంకన్న గౌడ్,బత్తుల వేంకటేశ్వర రావు,యూత్ కాంగ్రెస్ భానుతేజ,నాగేశ్వర రావు,హరి ప్రసాద్ కాటబోయిన కమలాకర్ ,కాటబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా త్రివేణి యాన్యువల్ డే









**ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28(మనం న్యూస్) :** ఖమ్మం త్రివేణి పాఠశాలలో యాన్యువల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ శిశు వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, త్రివేణి పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలనంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథి డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుతోపాటు అన్ని రంగాలను అభివృద్ధి చేయాలని వారిలో ఉండే నైపుణ్యాలను వెలికి చేయాలని అన్నారు. ఈ మధ్యకాలంలో విద్యార్థుల్లో ఉండే విపరీతమైన ఒత్తిడి కారణంగా వారు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. తగ్గించడం కోసం ప్రతి రోజు క్రమం తప్పకుండా మైదానంలో ఆటలు ఆడాలని ఆటల వలన విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం ఎంతో బాగుపడుతుందని అన్నారు. త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ త్రివేణి విద్యాసంస్థలు ఎల్లప్పుడూ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేస్తాయని అన్నారు త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి పాఠశాలలో పుస్తకాల విజ్ఞానానికి ఎంత ప్రాధాన్యత ఉంటుందో శారీరక మానసిక ఎదుగుదలకు అవసరమైన అంశాలు నిర్వహించడంలో అంతే ప్రాధాన్యత వహిస్తామని అన్నారు. ప్రిన్సిపాల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యాసంస్థల యాజమాన్యం ఎల్లప్పుడూ విద్యార్థుల పక్షాన్ని వహిస్తుందని అన్నారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలు ప్రగతిని వివరించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన జానపద, సాంప్రదాయ నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు కరాటే విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాల బోధనా సిబ్బంది బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్యోగ కల్పనే ప్రభుత్వ లక్ష్యం

## – ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 28 (మనంప్రతినిధి):** నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ లక్ష్యమని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్లో తెలంగాణ ప్రభుత్వము ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని, విద్యార్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే వనమా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్ , జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి శ్రీమతి విజేత, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, చుంచుపల్లి ఎంపీపీ బాదవత్ శాంతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, రుక్మంగదర్ బండారి, పల్లపు లక్ష్మణ్, టిఆర్ఎస్ నాయకులు ఎంఎ రజాక్, రావి రాంబాబు, కెకె శ్రీను, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, పిల్లి కుమార్, ఫోటోగ్రాఫర్ రాజేష్, అజయ్, మెరుగు అనుసూర్య, కర్రీ అపర్ణ మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, ఉపాధి కల్పన శాఖ అధికారులు, వివిధ కంపెనీల హెచ్ఆర్ లు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు సృజనాత్మకత పెంపునకు సైన్స్ ఫెయిర్

### – జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు

**మరిపెడ, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** విద్యార్థుల్లో నైపుణ్యంతోపాటుగా, సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందని, ప్రతి విద్యార్థి బిడియాన్ని వీడి తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించి భవిష్యత్లో జాతీయ అంతర్జాతియ స్థాయికి ఎదగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు ఆకాంక్షించారు. మంగళవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రలోని గ్లోబల్ కేరళ మోడల్ పాఠశాలలో డైరెక్టర్లు జర్పుల కాలునాయక్, షేక్ అఫ్జల్ ఆధ్వర్యంలో జరిగిన సైన్స్ కమ్ మ్యాథ్స్ ఫెస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. తొలుత ఆయనకు విద్యార్థులు ముఖ్యఅతిథిగా సాదరంగా స్వాగతం పలకగా, అనంతరం విద్యార్థులు సంస్కృతిక నృత్యాలు, కల్చరల్ ప్రోగ్రామ్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి నవీన్ రావు మాట్లాడుతూ గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ ఏర్పాటుకు, దాని విజయవంతానికి ఇక్కడి యాజమాన్నయం ఎంతగానో కృషి చేసిందని, పిల్లల ఫీజుల మీదే కాకుండా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, విజ్ఞనం పరంగా కూడా అన్నింట ముందుండాలని ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ప్రధానంగా కరస్పాండెంట్ బెన్ని థామస్ ఈ పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దటమే లక్ష్యంగా ఇక్కడ విద్యాభోదన, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించటం చాలా ఆనందంగా ఉందన్నారు. నేడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలోని 1తరగతి నుంచి 5 తరగతి విద్యార్థులు గణిత నైపుణ్య ప్రదర్శన, 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు సైన్స్, ఆరోగ్య, సామాజిక అంశాలపై ఈ ఫెస్ట్ నిర్వహించటం వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విద్యార్థుల కృషి వారితో పాటుగా ఉపాధ్యాయుల కూడా వారంరోజుల పాటు శ్రమించి వారి వారి మేధస్సుకు పదును పెడుతూ ఎగ్జిబిట్స్ ప్రదర్శించటం ఆనందంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటుగా ఏదో ఒక వృత్తిలో



నైపుణ్యాన్ని కలిగి ఉంటే భవిష్యత్తులో అది ఏదో ఒక రకంగా ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, ప్రణాళికల బద్ధంగా కృషి చేస్తే భవిష్యత్లో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చన్నారు. అనంతరం పిల్లల ఎగ్జిబిట్స్ను పరిశీలించి వాటి గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు.

**ప్రతి విద్యార్థి బావి శాస్త్ర వేత్తగా ఎదగాలి.............**

ప్రతి విద్యార్థి భావి శాస్రవేత్తలుగా ఎదగాలని ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాసరావు, జానవిజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ ఆకాంక్షించారు. కేరళ గ్లోబల్ మోడల్ స్కూల్ లో సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫేర్ ను సందర్శించి, ప్రతి విద్యార్థి ఎగ్జిబిట్ ను సందర్శించి, వారు చూపిన ప్రతిభని అభినందించారు. చిన్నారులు సైతం ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం, శుభశుచకం, భవిష్యత్ లో బావి శాస్త్రావెత్తలుగా ఎదగాలి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మరిపెడ వైద్యాధికారి డా. గుగులోత్ రవి నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు అజ్మీర రెడ్డి, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, దంటకుంట తండ సర్పంచ్ భరత్ కుమార్, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు అంబటి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మల్లు ఉపేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, వీసారపు శ్రీపాల్ రెడ్డి, పానుగోతు వెంకన్న, లతీఫ్, షేక్ హుస్సేన్, మామిడాల మునేష్, గుండగాని సుందర్, కేలోత్ వస్రాం, కోటేష్, షేక్ యాకుబ్ పాషా, నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు అండగా నరేంద్ర మోడీ : బీజేపి భరోసా

**తొర్రూరు, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** ప్రజా గోస-బీజేపి భరోసా యాత్ర లో బాగంగా ఈ నెల 10నుండి28వరకు చేపట్టిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు ఈరోజు తో ముగిశాయి.చివరి రోజు తొర్రూర్ మండలంలోని వెలికట్టె, గుర్తూరు, చీకటాయపాలెం, తొర్రూరు లో ని రిక్షా కాలనీ, లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ నియంతృత్వ, నిరంకుశ పాలన వల్ల ప్రజలు తీవ్ర కష్టాలను అనుభవిస్తున్నారని ఈ పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించడానికే బీజేపీ భరోసా యాత్ర స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ గారు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ తెలంగాణ ప్రజలకు అండగా ఉంటున్నారు అని తెలిపారు. నిజాం కంటే దారుణంగా ప్రజలపై పన్నుల భారం మోపి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న కేసీఆర్ కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధం గా ఉన్నారని ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. త్వరలో లిక్కర్ స్కాం లో కేసీఆర్ కూతురు జైలుకు వెళ్ళడం ఖాయం అని ఆశాభావం వ్యక్తంచేశారు .కేంద్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం ఐదు లక్షల వరకూ చెల్లించి వైద్యం అందించేలా ఆయుష్మాన్ భారత్ పథకం రూపొందించి ప్రజారోగ్యం పట్ల నిబద్ధత తో పని



చేస్తున్నారు అని ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది అని, స్వచ్ఛందంగా తరలి వచ్చి ఈ మీటింగ్ లు విజయవంతం చేస్తున్నారు అని తెలిపారు.బీజేపి కార్యకర్తలు ఇదే స్పూర్తి తో, ఉత్సాహం తో పని చేసి రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురడంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, రచ్చ కుమార్, జిల్లా నాయకులు పూసాల శ్రీమాన్,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చ మహా బాద్ పార్లమెంట్ ఇంఛార్జి అలిసేరి రవిబాబు, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బీజేవైఎం అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్,దాసరి ఉమేష్, వేల్పుగొండ రవితేజ, యాకన్న, రాజశేఖర్, సురేశ్ పాల్గొన్నారు.

# మంత్రి దయన్నపై చేసిన వ్యాఖ్యలకు పశ్చాతాప పడుతున్నా

### – కాంగ్రెస్ యూత్ నాయకుడు పంజాల మురళి గౌడ్

**తొర్రూరు, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** పేద, నిరుద్యోగ బిడ్డలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై నేను చేసిన వ్యాఖ్యల పట్ల మనస్పూర్తిగా క్షమాపణ కోరుతున్నట్లు కాంగ్రెస్ యువజన విభాగం నాయకుడు పంజాల మురళి గౌడ్ పేర్కొన్నారు.ఫిబ్రవరి 15న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాలకుర్తిలో చేపట్టిన పాదయాత్రలో పాల్గొని మంత్రి దయన్నపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి గౌడ్ మాట్లాడుతూ....దయన్న సహకారంతోనే తాను ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగ శిక్షణ పొందానని, అస్వస్థతకు గురైతే మంత్రి ఆర్థిక సాయం అందించడంతోపాటు మెరుగైన వైద్యం కోసం వైద్యులకు సిఫారసు చేశాడన్నారు. మంత్రి సహకారంతోనే తాను త్వరితగతిన కుదుటపడ్డానని తెలిపారు. ఎలాంటి ఒత్తిడి, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా తాను మంత్రి దయాకర్ రావుకు క్షమాపణలు కోరుతున్నట్లు తెలిపారు.

# మనం మహబూబాబాద్

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం

### – మరిపెడ వైద్యాధికారి డా. గుగులోత్ రవి నాయక్

**మరిపెడ, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సుఖ ప్రసవాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రజా ఆరోగ్యం కోసం వైద్యులు నిరంతరం శ్రమిస్తున్నారని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా. గుగులోతు రవి నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుఖ ప్రసవం పొందిన చిల్లంచర్ల మంచ్య తండకు చెందిన వాంకుడోత్ స్వరూపకు, గాలివారిగూడెం టీలావత్ తండాకు చెందిన బాణోత్ సింధులకు కేసీఆర్ కిట్ అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వరూపకు మొదటి కాన్పు సుఖ ప్రసవం చేయగా 2.5 కేజీ బరువుతో మగ బిడ్డకు జన్మనిచ్చిందన్నారు. అదే విధంగా గాలివారిగూడెం టీలావత్ తండాకు చెందిన బాణోత్ సింధు మొదటి కాన్పులో 3.5 కేజీల బరువుతో మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ప్రాథమిక వైద్య అధికారి రవి 16వస్తులకు కూడిన కెసిఆర్ కిట్టును అందజేశారు. నవజాత శిశువు గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంధసిరి లింగమూర్తి, సోషల్ మీడియా ఇన్చార్జి వాంకుడోత్ అశోక్, మహిబుబా, అశ్విని, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ ప్రీతిది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

### – లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ రవి నాయక్

**పెద్దవంగర, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** వరంగల్ జిల్లా కేఎంసి, ఎం జి ఎం హాస్పిటల్లో సీనియర్ వేధింపులకు తాళలేక జూనియర్ విద్యార్థి ధారవత్ ప్రీతి ఆత్మహత్య యత్నం పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, సైఫ్ ను కఠినంగా శిక్షించాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ రవి నాయక్ డిమాండ్ చేశారు,.ఒక గిరిజన అమ్మాయి పట్ల జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వమే బాధ్యత వహించి సీనియర్ విద్యార్థి డాక్టర్ డిగ్రిని రద్దు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి.అలాగే గిరిజన విద్యార్థి పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్, సూపరిండెంట్ లను సస్పెండ్ చేయాలని గిరిజన సమాజం డిమాండ్ చేస్తుంది. గిరిజన అమ్మాయి అయినా ధరావత్ ప్రీతి ఎన్నో ఉన్నత ఆశయాలతో పట్టుదలతో మెడికల్ విద్యనభ్యసించి పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో వైద్య రంగం వైపు అడుగులు వేసి ఎంజిఎంలో జూనియర్ డాక్టర్ గా సేవలు చేస్తున్న తరుణంలో సీనియర్ డాక్టర్ ఎన్నో విధాలుగా మానసికంగా చాలా రోజుల నుంచి హింసిస్తున్నా గాని, అతనిపై అమ్మాయి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ఘటన జరిగిందని సంబంధించిన ఉన్నత అధికారులపై చట్టపరమైన చర్య తీసుకొని గిరిజన అమ్మాయికి న్యాయం చేయాలని ఆమెది ముమ్మాటికి ప్రభుత్వ అత్యేనని అన్నారు. నిందితున్నీ కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.



# గార్లలో ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు

**గార్ల, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** గార్లలో మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవా ఆద్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే దినోత్సవాన్ని మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవా టైలర్ షాపు వద్ద అధ్యక్షులు దేవా టైలర్ల పతాక జేండాను ఎగురవేశారు. అనంతరం గార్ల మండల టైలర్లు పెద్దబజారు నుండి పురవీధులలో మేళ తాలాలతో నెహ్రూ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టైలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్,ఉపాధ్యక్షులు శ్రీను, కోశాధికారి బాలు, కార్యవర్గ సభ్యులు మనోహర్, రామారావు, రమాదేవి, ధనలక్ష్మి, లక్ష్మి, నాగమణి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.



# భళా... ఉద్యానవన కలెక్టరేట్.

**మహబూబాబాద్, ఫిబ్రవరి 28 (మనం ప్రతినిధి):** సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం నూతన కలెక్టరేట్ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో గార్డెన్ విభాగంలో 7వ గార్డెన్ ఫెస్టివల్ లో ఫస్ట్ అర్బన్ ఫార్మింగ్ ఫెస్టివల్– 2023లో మహబూబాబాద్ కలెక్టరేట్ క్యాంపస్ ఫస్ట్ ప్రైజ్ గా అవార్డు తీసుకొని రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిందని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారంనాడు ఏర్పాటు చేసి సమావేశంలో జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ పచ్చదనం ఉట్టిపడే ఉద్యానవనం వాటర్ ఫాల్స్ అందమైన ఆకృతుల రకరకాల మొక్కలు పూల మొక్కలు ప్రకృతి సోయగానికి అద్దం పడుతున్నదన్నారు. జిల్లా అధికారులు, ప్రత్యేక శ్రద్ధతో పార్కును తనదిగా భావించి ప్రకృతికి దగ్గరగా రమణీయత ఉట్టిపడే విధంగా అందంగా తీర్చిదిద్దారన్నారు. ఇందులో కలెక్టర్ కార్యాలయ ఏజెన్సీ పాత్ర కూడా ఉందన్నారు.అటవీ శాఖ అధికారి మార్గదర్శకాలతో చూపరుల కు ఆకట్టుకునే విధంగా అందమైన మొక్కలు నాటారనీ, ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కు వచ్చే ప్రజలు పార్కులో సేద తీర్చు కుంటున్నారని అన్నారు.జిల్లా కేంద్రంలోని మరిపెడ జాతీయ రహదారికి పక్కనే 20 ఎకరాలలో ఉన్న సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం లో భాగంగా రెండు ఎకరాలు భవనానికి కేటాయించగా మిగిలిన స్థలాన్ని అందమైన రోడ్డు నిర్మించి చుట్టూ ఉన్న స్థలాన్ని ప్రణాళికతో పచ్చని చెట్లు నాటడం...



కలెక్టరేట్ కార్యాలయ భవనానికి అందం వచ్చిందన్నారు. అందరూ భళా... కలెక్టరేట్ అంటున్నారనీ ఇది యదార్థం అన్నారు.మన ఇంటిలో నాటిన ఇష్టమైన చిన్న పూల మొక్కనే రక్షించుకునేందుకు ఎంతో శ్రమ పడుతుంటామని.. ఇక లక్షలు మొక్కలున్న కలెక్టరేట్ ఉద్యానవనం నిర్వహణ సంగతి వేరే చెప్పనక్కర్లేదని ఆయన అన్నారు.జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అందమైన ఉద్యానవన కలెక్టరేట్ గా తీర్చిదిద్దారని , అధికారులు ఆసక్తితో కలెక్టరేట్ నిర్మాణం పూర్తయిన దగ్గర నుండి ఏర్పాటు చేసిన ప్రతి సమావేశంలో ప్రతి పర్యటనలో ఉద్యానవన ప్రసక్తిని తీసుకువస్తూ సరైన మార్గదర్శకాలను ఉద్యానవన శాఖ అధికారికి ఇస్తూ బృహత్తరమైన బాధ్యత అప్పగించామన్నారు. అంతేగాక జిల్లా అటవీ శాఖ అధికారి రవి కిరణ్ కూడా ఉద్యాన వనం రూపకల్పనపై సూచనలు సలహాలు ఇచ్చారన్నారు. మొక్కను రక్షించుకోవడంలో భాగంగా నీళ్లు పెట్టే విధానంలో గణనీయమైన మార్పు తేవడం జరిగిందని, డ్రిప్పు వినియోగంతో లాన్ గా రూపొందించేందుకు పచ్చికబయలు లో స్ప్రింకర్లు ఏర్పాటుచేసి నీటిని లయబద్ధంగా వెదజల్లే విధానాన్ని ఏర్పాటు చేశామన్నారు .ఈ ఉద్యానవనంలో అవెన్యూ ప్లాంటేషన్ గా (10) రకాల మొక్కలు నీమ్, మహోగని పగోడా తబె బుయ రోసియా కదంబ పీపాల్ బాహుహీనియ, మిల్లింగ్ టోనియా సపతోడియ నేరేడు మొక్కలు, పెద్ద ముక్కలుగా 12 రకాలు గోల్డెన్ సై ప్రెస్, మాల్ఫీజియ కొన్స్,త్రి స్టెప్ బాల్స్,ఫాక్స్ టెల్ పామ్,సియాన్స్, మల్టీ హెడ్ ఫై కస్, ఫైకస్ బ్లాక్, ఫైకస్ పండ, ప్లుమెరియ సింగపూర్, ప్లుమెరియ అల్బా, ప్లు మెరియ పుడిక వంటివి నాటడంలో వినోద్ చూపిన శ్రద్ధ విశిష్టమైనది. అంచుల వెంబడి 34 రకాల తీగజాతి, క్రోటన్ వంటి మొక్కలు నాటడం తో అందమైన గార్డెను అభివృద్ధికి రూపకర్తగా నిలిచారన్నారు.ఉద్యాన అధికారి సూర్యనారాయణ పార్కును తనదిగా భావించి కంటికి రెప్పలా కాపాడుతూ నిరంతరం పార్కు పై శ్రద్ధ పెట్టడం తన సిబ్బంది తో పర్యవేక్ష చేయించడం పార్క్ అందంగా అవతరించిందన్నారు .పరీక్షలు రాస్తే మార్కులు వస్తాయి అన్నది కాదనలేని సత్యమని ఉద్యాన శాఖ అధికారి తనకు అప్పగించిన బాధ్యతను ఏమాత్రం ఫలితాన్ని ఆశించకుండా అంకితభావంతో పనిచేస్తూ జిల్లా ఫారెస్ట్ అధికారి రవికిరణ్ ఆదేశాలను తూఛా తప్పకుండా పాటించి కలెక్టరేట్ పార్కును ఒక ఉద్యానవనంగా తీర్చిదిద్దుతూ భవిష్యత్తులో బృందావనంగా చేసి చూపించాలన్నదే ఆయన తపనగా కలెక్టర్ పేర్కొన్నారు.మెప్పుకోలుకో, పేరు రావాలనో పనిచేయటం పరిపాటి అని, కానీ ఇటీవల ప్రారంభించిన నూతన కలెక్టరేట్ ను,ఒక కార్యాలయంలా కాకుండా అధికారులకు, సిబ్బందికి ప్రశాంతత నిచ్చే అందమైన ప్రదేశంగా చేయాలనే సంకల్పం ఉద్యాన అధికారి మనసులో బలంగా నాటుకుపోయిందన్నారు. దాంతో కలెక్టరేట్ పార్క్ ప్రకృతితో పోటీపడుతూ అందమైన ఉద్యానవనంలా రూపుదిద్దుకుందన్నరు.ఇటీవల సాంకేతిక బృందం కలెక్టరేట్ల నిర్వహణ పనితీరు పరిశీలించేందుకు మహబూబాబాద్ లో పర్యటించిందనీ. ఈ సందర్భంగా పార్క్ నిర్వహణ తీరు బృంద సభ్యులను అమితంగా ఆకట్టుకుందన్నారు.

కలెక్టరేట్ నిర్వహణలో భాగంగా నిరంతరం పర్యవేక్షిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటిస్తూ మెరుగైన దిశగా తీసుకెళ్లడంతో మహబూబాబాద్ కలెక్టరేట్ పార్క్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన కలెక్టరేట్ల పార్క్ లలో ప్రథమ స్థానం పొందిందనీ తెలియజేశారు.రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిందనీ. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో గార్డెన్ విభాగంలో 7వ గార్డెన్ ఫెస్టివల్ లో ఫస్ట్ అర్బన్ ఫార్మింగ్ ఫెస్టివల్– 2023లో మహబూబాబాద్ కలెక్టరేట్ క్యాంపస్ ఫస్ట్ ప్రైజ్ గా అవార్డు తీసుకుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కీర్తిని మరింతగా ఇనుమడింపజేసినందుకు ఉద్యానవన శాఖ అధికారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.

### సీతారాంపురం పాఠశాలలో ఘనంగా

## జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

**మరిపెడ, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** మరిపెడ మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సీతారాంపురం లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇట్టి సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిఎస్వీఎన్ మాధురి ఆధ్వర్యంలో జరిగింది. ప్రధానోపాధ్యాయులు వారి తొలి పలుకులలో ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని మూఢనమ్మకాలను విడనాడాలని హితవు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ హాజరయ్యారు. వారి ప్రసంగంలో విద్యార్థులను ఎంతో ప్రోత్సాహపరిచారు. విద్యావంతులైన ఉన్నత స్థానంలో ఉన్న వివిధ రంగాలలోని వారు కూడా మూఢనమ్మకాలతో ఏ విధంగా ఉన్నారో వివిధ ఉదాహరణలతో తెలియపరిచారు.సీనియర్ ఉపాధ్యాయులు మరియు జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు రామ్మోహన్ బయగాని మాట్లాడుతూ దృష్టిని బట్టి సృష్టి ఉంటుందని, సైన్స్ ని నిర్మాణాత్మక పద్ధతిలో ఉపయోగించాలి కానీ విధ్వంసాత్మక విషయాలలో ఉపయోగించరాదని ఉదాహరణలతో వివరించారు. ఈ సైన్స్ డే సందర్భంగా పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయులు జె.



వెంకటేశ్వరరావు, ఎండి. ఫిరోజ్ ఖాన్, బి. నగేష్ , బి. శౌరి మరియు డాక్టర్ టి. నిర్మల విద్యార్థుల చేత సైన్స్ ప్రదర్శన, ప్రయోగాలు, డ్రామాలు, పాటలు, క్విజ్ పోటీలు, వ్యాసరచన, రంగోలి, వక్తృత్వ పోటీలు మొదలగునవి నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. తదుపరి ముఖ్య అతిథిని, సైన్స్ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ బృందం ఘనంగా బొకే, శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయ కార్యదర్శి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీశైలం, ఇందిర, మేరీశీలా, ప్రసాదరావు, శంకర్, ప్రేమ్ సాగర్, హరి, మధుకర్, రాజకుమారి, వెంకన్న, సురేష్, సఫియా బేగం, ఉమాదేవి, హరినాథ్ బాబు, భద్ర , వెన్నెల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సజావుగా పాలకవర్గ సమావేశం

తొర్రూరు, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) : తొర్రూరు మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశం మంగళవారం చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి. కమిషనర్ సింగారపు కుమార్ ఆధ్వర్యంలో సజావుగా పాలకవర్గ సమావేశం జరిగింది, 12 అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత పనులపై పునఃసమీక్ష చేస్తూ. వార్డుల్లో అభివృద్ధి నీటి సరఫరా పై సమీక్ష , శానిటేషన్ వార్డ్ ల వారీగా చేయవలసిన పనుల గురించి, అంగడి 2023 24 టెండర్ నిర్వహణ, అంబేద్కర్ జంక్షన్ వద్ద బ్యూటిఫికేషన్, అమలాపురం రోడ్డు పార్క్ నందు బ్యూటిఫికేషన్, యతి రాజారావు పార్క్ నందు నిర్వహణ కొరకు టెండర్ పిలుచుట గురించి సమీక్ష సమావేశం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడరు



ఏ న్నమనేని శ్రీనివాసరావు. ఏఈ రంజిత్. వార్డు కౌన్సిలర్ లు భూసానీ రాము. తునం రోజా. సంగీత. పేర్ల యమునా. ధరావత్ సునీత. గజానంద్. చకిలెల అలివేలు. దొంగరి రేవతి. కర్నెనాగజ్యోతి. గుగులోతు శంకర్. ఏన్నమనేని శ్రీనివాసరావు. కొలుపుల శంకర్. బిజ్జల మాధవి. మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ . గుండాల యకంత. మహమ్మద్ జలీల్. కుర్ర కవిత. జలకం శ్రీనివాస్. మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి

**గార్ల, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** విద్యుత్ షాక్ కు గురై రాంపురానికి చెందిన సిరిమర్తి శ్రీను(53) అనే రైతు మృతి చెందిన సంఘటన మంగళవారంనాడు గార్ల మండల పరిధిలో చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం పోలం వద్దకు వెళ్ళి నీళ్ళు



పెట్టివస్తాను వెళ్లిన శ్రీను సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో కొడుకు రాజేష్ పోలంవద్దకి వెళ్ళి చూడగా తండ్రి విద్యుత్ షాక్ కు గురై విఘాత జీవిగా ఉన్నాడని తెలిపారు.స్ధానికులు తెలిపిన వివరాల ప్రకారం సిరిమర్తి శ్రీను మరికొంతమంది గుర్తు తెలియని వ్యక్తులతో కలసి తన పొలం వద్ద పాఖాల ఏటిలో కరెంటుతో చాపలు పట్టడానికి వేళ్లారని చేపలు పట్టే క్రమంలో విద్యుత్ షాక్ కు గురై చనిపోయారని ప్రక్కనే చేపలు పట్టడానికి వాడిన వైరు సైతం అక్కడే ఉన్నట్లు తెలిపారు. ఇదే విషయమై గార్ల ఏఎస్ఐ రవీందర్ ను వివరణ కోరగా మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు. సిరిమర్తి శ్రీను హఠాత్ మరణంతో రాంపురం గ్రామంలో మృతుని ఇంటా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**పెద్దవంగర, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద వంగర, అవుతాపురం పాఠశాల ప్రధానో పాధ్యాయులు అల్లం దాసు బిక్షపతి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో సర్ సి వి. రామన్ చిత్ర పటానికి పూలదండ వేసినారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన చిత్ర లేఖనం, వ్యాస రచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు, పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ మరియు సైన్స్ పుస్తకాల ప్రదర్శన ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు గారు మాట్లాడుతూ సైన్స్ అనేది ఒక తార్కిక ఆలోచనతో కూడినదని జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అగ్గిపెట్టెతో కాకుండా కొన్ని రసాయనాలతో అగ్నిని సృష్టించి జ్యోతి ప్రజ్వలన చేశారు, ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు రామ్మోహన్, రవి, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు క్షీర సాగర్, రవికుమార్, శ్రీను,రమేష్ ,శ్రీనివాస్ , రత్నం , నర్సింహ రావు, సంతోష్ , గోవర్ధన్, సురేష్ , సునీత , రామ తార, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.